RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:121 SUNDAY ,OCTOBER 11,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :121 ఆదివారం , అక్టోబర్ 11, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

పేదోడి కడుపు నిండేదెలా..?

బియ్యం క్వింటాల్ ధర రూ. 9 వేలు..



రూ. 6 వేల నుంచి రూ. 8--9 వేల దాకా..

అన్నం మెతుకులోనూ పెరిగిన భారం

సంపాదన అంతంతే.. ఖర్చులు కొండంత..

సామాన్యుడి బతుకు ప్రశ్నార్థకం.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి, మెదక్ జిల్లా: పేదవాడికి బంగారం అవసరం లేదు.. వజ్రాలు కావాలని కోరుకోడు.. విలాసవంతమైన భవనాల్లో బతకాలని ఆశపడదు. రోజంతా కష్టపడి పనిచేసి, సాయంత్రానికి ఇంటికి చేరుకుని, కుటుంబంతో కలిసి కడుపునిండా నాలుగు ముద్దలు తినాలని కోరుకుంటాడు. కానీ ఆ నాలుగు ముద్దల అన్నం కోసం కూడా లెక్కలు వేసుకోవాల్సిన పరిస్థితి వస్తే? బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయనే ఆందోళన సామాన్యుడి గుండెల్లో గుబులు పుట్టిస్తుంటే? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించే కూలీకి కుటుంబాన్ని పోషించడం భారంగా మారితే? అప్పుడు పేదవాడి బతుకుకు భరోసా ఎవరు ఇస్తారు? క్వింటాల్ బియ్యం ధర రూ. 6,000 స్థాయి నుంచి రూ. 8,000 నుంచి రూ. 9,000 వరకు చేరిందనే ఆందోళన ఇప్పుడు తీవ్ర చర్చకు వస్తోంది. బియ్యం రకం, నాణ్యత, ప్రాంతాన్ని బట్టి ధరలు మారుతున్నప్పటికీ, మిగతా11లో



ఎల్‌నినో ఎఫెక్ట్:

తెలంగాణ సర్కార్ అప్రమత్తం..

- ఎల్‌నినో ప్రభావంపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- నీరు, విద్యుత్ సంక్షోభం రాకుండా సమగ్ర కార్యాచరణకు ఆదేశం
- అక్టోబర్ 12న అనధికారిక కేబినెట్ భేటీ ఏర్పాటు
- కరువు ప్యాకేజీ కింద కేంద్రం రూ.20,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్

తెలంగాణ పత్రిక : ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని, దీన్ని అధిగమించేందుకు వెంటనే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ రుతుపవనాలు ప్రవేశించే వరకు 2లో

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని

ప్రజలు నమ్మలేదు

గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి

ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్య

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి

తెలంగాణ పత్రిక : తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని 2లో

ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి'


ప్రధాని మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన రాహుల్ గాంధీ

అరెస్టులకు, నిర్బంధాలకు భయపడబోమని స్పష్టీకరణ

మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్‌ల లక్షణం పిరికితనం అని వ్యాఖ్య

సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో వ్యాఖ్యలు

రాజ్యాంగాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, 2లో




హైదరాబాద్ హైస్పీడ్ రైల్..

భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన

- భూసేకరణకు రాష్ట్రాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడి
- ప్రస్తుతం జరుగుతున్న భూసేకరణ చట్టవిరుద్ధమని స్పష్టీకరణ
- ప్రస్తుతం కేవలం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని వెల్లడి

తెలంగాణ పత్రిక : హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి 2లో


కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

- ఎన్నికల కమిషన్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్న రాంచందర్ రావు
- వరుస ఓటములతోనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ
- రాజ్యాంగబద్ధ సంస్థలపై బురద చల్లుతున్నారని మండిపాటు

ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు



ఆదివారం ప్రత్యేకంగా సుప్రీంకోర్టు విచారణ
మెట్రో మూసివేతపై కోర్టు ధిక్కరణ పిటిషన్
ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్
నిరసనకారుల నిర్బంధంపైనా మరో పిటిషన్
ప్రజా రవాణా పూర్తిగా నిలిపివేయొద్దన్న కోర్టు



తెలంగాణ పత్రిక : ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ. జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో 2లో

ఉత్తరాఖండ్‌లో వరుస భూకంపాలు..



- ఉత్తరాఖండ్‌ను వణికించిన మరో భూకంపం
- ఉత్తరకాశీలో 4.2 తీవ్రతతో ప్రకంపనలు 2
- శనివారం ఒక్కరోజే రెండుసార్లు కంపించిన భూమి
- బాగేశ్వర్‌లోనూ స్వల్ప తీవ్రతతో భూకంపం
- కొద్దిరోజుల క్రితం చమోలీలోనూ కంపించిన ధరణి
- ఉత్తరాఖండ్‌ను వణికించిన మరో భూకంపం

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఎల్‌నినో ఎఫెక్ట్: తెలంగాణ సర్కార్ అప్రమత్తం..

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని, దీన్ని అధిగమించేం దుకు వెంటనే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ రుతుపవనాలు ప్రవేశించే వరకు సాగు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. శు క్రవారం ఆయన సీనియర్ అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎల్‌ని నో కారణంగా రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. నీటిని, విద్యుత్‌ను చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రస్తుతం మార్కెట్లో విద్యుత్ అందుబాటులో లేదని, అందువల్ల విద్యుత్‌పై ఆధారపడిన పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ఒక్క నీటిబొట్టు కూడా వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మీడియా, సినిమా, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, తీసుకోవా ల్సిన చర్యలపై మరింత లోతుగా చర్చించేందుకు అక్టోబర్ 12న అనధికారిక మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయిం చారు. దీని తర్వాత రైతు లతో కూడా సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించను న్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక ఖరారు కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో సాధా రణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదై ందని, దాదాపు 235 మండలాల్లో కరవు ఛాయలు అలముకున్నాయని అధికారులు నివేదికల్లో పేర్కొ న్నారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ సబ్-కమిటీ ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. కరవు ప్రభావిత మండలాలను ఆదుకునేందుకు రూ.20, 000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కేంద్రా న్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన విష యాన్ని అధికారులు గుర్తుచేశారు. అక్టోబర్ 12న జరిగే సమావేశంలో వ్యవసాయం, సాగు, తాగునీటి లభ్యత, విద్యుత్ డిమాండ్, తక్షణ ఉపశమన చర్యల పై రైతు సంఘాలు, నిపుణుల సలహాలు కూడా తీసు కోనున్నారు.

'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి'

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు. గత దశాబ్ద కాలంగా తాను మోదీ, ఆరెస్సెస్‌లపై పోరాడుతున్నా నని, వారి గురించి తనకు పూర్తిగా తెలుసని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సహా పలువురి పేర్లను ప్రస్తావిస్తూ.. వారి ప్రధాన లక్షణం పిరికితనమని ఆరోపించారు. వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని, అం దుకే వారు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. "మోదీ గారూ.. మీకు నచ్చింది చేసుకోండి. 10 వేలు, 20 వేలు, 50 వేల మంది పోలీసులను పిల వండి. మా నేతలందరినీ, యువతను, మమ్మల్ని అరెస్ట్ చేయండి. కానీ మేం మిమ్మల్ని చుట్టుముడు తున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని రాహుల్ గాంధీ తన వీడియోలో ఘాటుగా హెచ్చరించారు. తమ వద్ద అవసరమైన సమాచారం ఉందని, రాజ్యా ంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడటమే తమ లక్ష్య మని ఆయన పునరుద్ఘాటించారు. గడిచిన 10-15 ఏళ్లలో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. దేశ యువత ధైర్యాన్ని చూసి గర్వప డుతున్నానని, నిరసనలు కొనసాగించాలని వారికి పిలుపునిచ్చారు. ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. నిరసన స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని, భారీగా పోలీసులను మోహరి ంచారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పై వ్యాఖ్య లు చేయడం గమనార్హం. ఎన్నికల అంశాలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిప క్షాలు సాగిస్తున్న పోరాటంలో భాగంగానే రాహుల్ ఈ ప్రకటన చేశారు.

హైదరాబాద్ హైస్పీడ్ రైల్..

హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రైల్ కారిడార్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ భూసేకరణ ప్రయత్నాలను కొందరు రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో ఈ స్పష్టత రావడం గమనార్హం. మరోవైపు కిషన్ రెడ్డితో జరిగిన సమావేశంపై దక్షిణ మధ్య రైల్వే కూడా స్పందించింది. హైదరాబాద్‌ను మూడు ప్రధాన నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదిత అలైన్‌మెంట్‌పై ఇరువురు మంత్రుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయని సోషల్ మీడియాలో పేర్కొంది. ఇదిలా ఉండగా, భారతీయ రైల్వేలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జూలై వరకు బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 1.14 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం చేసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది. అలాగే, దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్' ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను 2,633 రూట్ కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రి లోక్‌సభలో తెలిపారు.

ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు

ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ. జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో పలువురిని నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌నూ ధర్మాసనం పరిశీలించనుంది.

నిరసనకారుల నిర్బంధంపైనా విచారణ

ఢిల్లీలో శనివారం జరిగిన నిరసనల సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. నలుగురు మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రతిపక్ష నేతలను నిర్బంధించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగిం చకూడదని ఆమె వాదించారు. నిరసనకారులను రోడ్లపై నుంచి, ప్రతిపక్ష నేతలను వారి ఇళ్ల నుంచి పోలీసులు తీసుకెళ్లడంపైనా ప్రశ్నించారు.

ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలు కోరుతూ పిటిషన్

కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) ఛైర్‌పర్సన్ డి.థారాపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని త్రిపాఠి కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా పట్టించుకోలేదని ఆరోపించారు. మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కోర్టు ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు.



అక్టోబర్ 9న సుప్రీంకోర్టు ఏమంది?

ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టనున్న నేపథ్యంలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని ఢిల్లీ పోలీసులు సూచించారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లపైనా ఆంక్షలు విధించారు. ఆ తర్వాత డీఎంఆర్‌సీ మూసివేతల సంఖ్యను 45కి తగ్గించింది. ఈ ఆంక్షలపై విచారణ సందర్భంగా ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవలను నియంత్రించవచ్చని, కానీ పూర్తిగా నిషేధించకూడదని స్పష్టం చేసింది. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే ట్రాఫిక్ సూచనలు ఇవ్వాలని, శాంతియుత నిరసనలకు తగిన సౌకర్యాలున్న ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. ఆ ఆదేశాలు అమలయ్యాయా లేదా అన్నది ఆదివారం విచారణలో కీలకంగా మారనుంది.

ఉత్తరాఖండ్‌లో వరుస భూకంపాలు..

ఉత్తరాఖండ్‌లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. శనివారం ఒక్కరోజే రాష్ట్రంలో రెండుసార్లు భూమి కంపించింది. సాయంత్రం ఉత్తరకాశీ జిల్లాలో భూకంపం సంభవించగా, అంతకు కొన్ని గంటల ముందు బాగేశ్వర్ జిల్లాలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస ఘటనలతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈరోజు రాత్రి 8:07 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలో భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైంది. భూమికి 11 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకు ముందు మధ్యాహ్నం 3:40 గంటలకు బాగేశ్వర్ జిల్లాలో కూడా స్వల్ప ప్రకంపనలు వచ్చాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.8గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 5 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు ఎన్‌సీఎస్ తెలిపింది. ఈ రెండు భూకంపాల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు ఇంతవ రకు సమాచారం అందలేదు. ఇటీవలి కాలంలో ఉత్తరాఖండ్‌లో భూకంపాలు తరచూ సంభవిస్తున్నాయి.

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

రిగ్గింగ్ ఆధారాలుంటే చూపండి..

'ఓట్ల చోరీ' జరుగుతోందంటూ ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న తరుణంలో ఈ లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో శనివారం జరిగిన ఆందోళనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ అధికారులు స్పందిస్తూ, "మేం ఏ రాజకీయ పార్టీకి చెందినవాళ్లం కాదు. దశాబ్దాల పాటు మా సర్వీసులో ఎన్నికల నిర్వహణను దగ్గరుండి చూశాం. ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వరకు క్షేత్రస్థాయిలో పనిచేశాం. ఎటువంటి ఆధారాలు లేకుండా 'రిగ్గింగ్' అనే పదాన్ని ఎన్నికలపై విసరడం మనందరి ప్రజాస్వామిక విశ్వాసాన్ని గాయపరుస్తుంది," అని లేఖలో పేర్కొన్నారు. గతంలోని పరిస్థితులను గుర్తుచేస్తూ, "రిగ్గింగ్ ఎన్నికలు ఎలా ఉంటాయో మాకు బాగా తెలుసు. ఒకప్పుడు సినిమాల్లో చూపించినట్లు బూత్‌ల వద్ద కత్తులు, బాహుబలుల దౌర్జన్యాలు, బ్యాలెట్ బాక్సులను ఎత్తుకెళ్లడం వంటివి చూశాం. బూత్ కబ్జాలు సర్వసాధారణం కావడంతో 1989లో పార్లమెంట్ దీన్ని తీవ్రమైన నేరంగా ప్రకటించింది" అని వివరించారు. నేటి ఎన్నికల వ్యవస్థ పటిష్ఠతకు 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనమని వారు తెలిపారు. "ఒకప్పుడు బూత్ కబ్జాలకు మారుపేరైన బిహార్‌లో 2025 ఎన్నికల్లో ఒక్కచోట కూడా రీ-పోలింగ్ జరగలేదు. ఇది ఆ రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం. 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మహిళలు రికార్డు స్థాయిలో ఓటేశారు. ఇది అధికారులు సాధువులుగా మారడం వల్ల జరగలేదు. ఈసీ రూపొందించిన పటిష్ఠ వ్యవస్థ వల్లే సాధ్యమైంది" అని ప్రశంసించారు. ప్రస్తుత ప్రక్రియలో ప్రతి బూత్‌లోనూ అభ్యర్థుల ఏజెంట్లు ఉంటారని, పోలైన ఓట్లపై సంతకాలు చేసి పత్రాలు తీసుకుంటారని, ఏజెంట్ల సంతకాలతోనే మెషీన్లను సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తారని వివరించారు. రిగ్గింగ్ జరగాలంటే వివిధ రాజకీయ పార్టీల ప్రభుత్వాలకు చెందిన వేలాది మంది అధికారులతో పాటు, ఓడిపోయిన పార్టీల ఏజెంట్లు కూడా మౌనంగా ఉండాలని, అంత పెద్ద కుట్ర ఎప్పటికీ సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలను ఉద్దేశించి "మీరు రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తున్న వ్యవస్థే మీకు గతంలో విజయాలను అందించిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీరు వ్యవస్థను అనుమానిస్తున్నారా? కేవలం ఫలితాన్ని మాత్రమేనా? ప్రజలచే తిరస్కరణకు గురైన తర్వాత నిరాధార ఆరోపణలతో ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా తమ ఉనికిని కాపాడుకోవాలని చూడటం సరికాదు" అని వారు ఘాటుగా విమర్శించారు.

నేటి నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు

-ముస్తాబైన మండపాలు ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

తానూర్: 10అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు మండప నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు దుర్గామాత విగ్రహాలను నెలకోల్పేందుకు పోటీపడి భారీ సెట్టింగ్ లతో మండపాలను ఏర్పాటు చేశారు. ఆదివారం నుంచి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

శరన్నవరాత్రులు విశిష్టత..

వసంత కాలంలోనే శరదృతువులో ఆశ్వయుజ శుక్ల పౌర్ణమి నుంచి నవమి వరకు 9 రోజులపాటు ఈ ఉత్సవాలు పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు అమ్మవారిని ఇంట్లోనే కాకుండా మండపాల్లో ప్రతిష్టించి రోజుకో



అలంకరణలో పూజలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల అనంతరం దసరా పండుగ పూర్తయిన తర్వాత అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఊరేగించి



చెరువులో నిమజ్జనం చేస్తారు.

అమ్మవారిని భక్తితో కొలవాలి:: పండితుడు సచిన్ పాఠక్

దసరా నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని భక్తితో కొలవాలి అమ్మవారిని పూజించడంతో మనలో ఉన్న పాపాలు తొలగిపోయి పుణ్యాలు కలుగుతాయి సకల సుఖ శాంతి కలుగుతుంది అమ్మవారు రోజుకో రూపంలో దర్శనమివనున్నారు.

రోడ్లపై మృత్యుఘోష.. ఇంకా ఎంతమంది ప్రాణాలు బలికావాలి?

-అధిక ట్రిప్పుల కోసం డ్రైవర్ల మధ్య పోటీ జరుగుతోందని ఆరోపణలు

-ఇసుక లారీల వేగానికి అడ్డుకట్ట వేయాలి.. ప్రజల ప్రాణాలను కాపాడాలి

-రాష్ట్ర మాల మహానాడు పొలిట్‌బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య డిమాండ్

మంగపేట, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

ఇసుక లారీల మోతలు వినిపిస్తున్నాయి.. వాటి వెనుక అమాయకుల ప్రాణాల అరుపులు వినిపించడం లేదా? ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ఇంకా ఎంతమంది ప్రాణాలు బలికావాలి? ములుగు జిల్లా మంగపేట మండలంలో ఇసుక లారీల రాకపోకలపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర మాల మహానాడు పొలిట్‌బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇసుక రవాణా పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కూలీల ఆశతో లారీల పోటీ పరుగులు!

రోజులో ఎక్కువ ట్రిప్పులు పూర్తి చేస్తే అధిక కూలీ ఇస్తామనే ఆశ చూపుతూ కొందరు లారీ యజమానులు డ్రైవర్లపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని సమ్మయ్య పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు డ్రైవర్లు వేగంగా వాహనాలు నడిపేందుకు దారితీస్తే రోడ్డు ప్రమాదాల ముప్పు



పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 'నేను ముందు.. నేను ముందు' అన్నట్లుగా లారీలు పోటాపోటీగా దూసుకెళ్తే నష్టపోయేది సామాన్య ప్రజలే కాదా? ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు రోడ్లపైకి రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడకూడదని ఆయన అన్నారు.

ఇసుక రవాణా ముఖ్యమా? ప్రజల ప్రాణాలు ముఖ్యమా?

ఇసుక రవాణా ద్వారా ఆదాయం రావడం ఒక అంశమైతే, ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన బాధ్యత అని సమ్మయ్య స్పష్టం చేశారు. లారీల వేగం, ట్రిప్పుల కోసం జరిగే పోటీ, డ్రైవర్లపై ఒత్తిడి వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని కోరారు.

అధికారులు ఇప్పటికైనా మేల్కొంటారా?

మంగపేట మండలంలో ఇసుక లారీల రాకపోకలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సమ్మయ్య కోరారు. లారీల వేగాన్ని నియంత్రించడంతో పాటు వాహనాల పత్రాలు, డ్రైవర్ల అర్హతలు, అధిక లోడుతో రవాణా, అనుమతులపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రమాదం జరిగిన తర్వాత కాదు.. ముందే చర్యలు తీసుకోవాలి!

ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం ముఖ్యమని సమ్మయ్య అన్నారు. ఇసుక లారీల రాకపోకలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, అవసరమైన చోట వేగ నియంత్రణ చర్యలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. "ఇసుక లారీల వేగానికి బ్రేకులు వేయండి.. అమాయకుల ప్రాణాలను కాపాడండి. ప్రజల ప్రాణాల కంటే ఏ రవాణా వ్యాపారమూ ముఖ్యం కాదు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలకు భద్రత కల్పించాలి" అని చిట్టిమల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి





-తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక): అక్టోబర్ 10

ప్రభుత్వ పాలనలో పారదర్శకతనుచాలా హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి పెంపొందిస్తూ, ప్రభుత్వ శాఖల పనితీరులో జవాబుదారీతనాన్ని బలోపేతం చేసేలా సమాచార హక్కు చట్టం--2005 ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సూచించారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఐడీఓసీ సమావేశపు హాలు నుండి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని అందించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత, అధికారుల పనితీరులో జవాబుదారీతనం పెరుగుతాయని పేర్కొన్నారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, పౌర సమాజంపై ఉందన్నారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా సమాచార దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానాలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలోనూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని గవర్నర్ సూచించారు. అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేస్తూ, ప్రజలకు చట్టబద్ధంగా అందించాల్సిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖల్లో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ సేవలు, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన అంశాలను వివరించే సమాచార దర్పణం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు.

అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ

పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ శాఖల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం--2005 కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు సమగ్ర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజలకు అందించే సేవలు, ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు అనుసరించాల్సిన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా సమాచార దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానాలు అందిస్తూ అధికారులు బాధ్యతాయు తంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార నిర్వహణను మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

-భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



తానూర్: 10అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని డ్యాంగపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ 6వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


యువ వైద్యుడు మొహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్‌కు ఘన సన్మానం



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 10

దమ్మపేటకు చెందిన యువ వైద్యుడు మొహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్‌ను మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు ఘనంగా సన్మానించారు. యువ వైద్యుడిగా ఉన్నత విద్యను అభ్యసించి స్వగ్రామానికి వచ్చిన ఇస్మాయిల్ షరీఫ్‌ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ, ప్రజా ప్లస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగిరి, మురహరి నాగరాజు తదితరులు పాల్గొని యువ వైద్యుడికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్



అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):-

మండలంలోని బండ రావిరాల గ్రామ సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ శనివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామంలో పలు అభివృద్ధి పనులు,సమస్యలపై వినతి పత్రం అందజేశారు.అనంతరం గ్రామంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించి నూతన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్,వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్,ఏర్పుల హరికృష్ణ,గుండ్ల భవాని శివ ముదిరాజ్,యువ నాయకులు కందికంటి మధు పాల్గొన్నారు.

శ్రీ సాయి స్కూల్లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 10



శ్రీ సాయి స్కూల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలం గాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పుర స్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, పాటలు పాడుతూ, సంప్రదా యబ ద్ధంగా ఉత్సవాలను జరుపుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సమిష్టి భాగస్వామ్యంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతా వరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి స్కూల్ కరస్పా ండెంట్ రాధాకృష్ణన్, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందుతుందని వారు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ప్రముఖ న్యాయవాది మామిడాల పాండురంగా విఠల్ కు అరుదైన గౌరవం

-సామాజిక న్యాయ సేవల కార్యక్రమాలకు అరుదైన గుర్తింపు

జగిత్యాల, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మామిడాల పాండురంగా విఠల్ కు అరుదైన గౌరవం దక్కింది. న్యాయవాద వృత్తిలో సుదీర్ఘకాలంగా విశేష సేవలు అందించడంతో పాటు పలు సేవా ట్రస్టుల ద్వారా సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయనను అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ వరించింది. చెన్నైలోని కృష్ణ గానసభ ఆడిటోరియంలో నిర్వహించిన సోషల్ లీడర్స్ విజనారీస్ కాంక్లేవ్ 2026 కార్యక్రమంలో యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ కె. వెంకటేశన్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. సమాజానికి న్యాయ రంగానికి పాండురంగా విఠల్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా సీనియర్ న్యాయవాదికి డాక్టరేట్ లభించడం పట్ల జగిత్యాల పట్టణ ప్రముఖులు న్యాయవాదులు పలు సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు ఈరోజు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో మున్నూరు కాపు సంఘం భవిష్యత్ కార్యాచరణ పై నాయకులతో చర్చించారు గ్రామీణ స్థాయి నుంచి సదస్సులు సమావేశాలు నిర్వహించి, సమాజాన్ని సంఘటితం, చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం, జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, మరియు ఇతర నాయకులు. పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో ఆదివారం విద్యుత్ అంతరాయం

వీధి దీపాల ఏర్పాటు పనుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాకు విరామం

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 10), తెలంగాణ పత్రిక:



దసరా పండుగను పురస్కరించుకుని బొంరాస్‌పేట్ గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 11, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించిన పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఉన్న సమయంలో ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచ్ వీరేశలింగం కోరారు. వీధి దీపాల ఏర్పాటు పనులు సజావుగా సాగేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మీనాక్షి హాస్పిటల్ ను ప్రారంభించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి ,అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని రామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, చాట్ల రాజేశ్వర్, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు లడ్డు, సత్యం, సిద్దిక్, అంజాద్, చిట్టిబాబు, గంగాధర్, ముబషీర్, గౌనె శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, రాజగౌడ్, మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, నౌసిలాల్, గణేష్ నాయక్, రాము కుమార్, నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ - పూల పండుగ నుండి బతుకు పోరాటం దాకా

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చే వేడుక కాదు. అది తెలంగాణ సమాజపు సామూహిక ఆత్మగౌరవానికి, సామాజిక ఆర్థిక అనుబంధాలకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి, ఆడబిడ్డల పోరాట వారసత్వానికి ప్రతిబింబం.

పాటల్లో బతికే తత్వం

తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పండుగలో ఆడబిడ్డలు పాడుకునే ప్రతి పాటలో తెలంగాణ బతుకు చిత్రం కనిపిస్తుంది.

“బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో”
“ఎంగిలి పూల బతుకమ్మ ఉయ్యాలో, ఎన్ని పూలు తెచ్చేనే ఉయ్యాలో”
“పుట్టింటికి పోతానని ఉయ్యాలో, దారి సూసుకుంటి ఉయ్యాలో”
“గౌరమ్మా నీ మొగుడేడే ఉయ్యాలో, గోపన్న దగ్గరికి పోయిండే ఉయ్యాలో”

ఈ పాటలు కేవలం భక్తి గీతాలు కావు. ఇవి ఆడబిడ్డ తన పుట్టిల్లు, మెట్టినిల్లు మధ్య సాగే జీవన సంఘర్షణను, అత్తా కోడళ్ల అనుబంధాన్ని, రామాయణ భారత కథలను చెప్పే జీవన గాథలు. బతుకమ్మ అనే పదంలోనే దాని ఆశయం ఉంది. బతుకుంఅమ్మ, అంటే బతుకునిచ్చే అమ్మ. కలిసి వలయంగా తిరుగుతూ ఆడటం అంటే, మనం ఒంటరిగా లేము, సమూహంగా ఉంటేనే బతుకు సాధ్యమవుతుందని చెప్పే సామాజిక సందేశం.

వీర తెలంగాణ సాయుధ పోరాటంలో బతుకమ్మ పాట

ఈ ఆశయమే తెలంగాణ పోరాట వారసత్వంగా కొనసాగింది. వీర తెలంగాణ సాయుధ పోరాట కాలంలో (1946-51) బతుకమ్మ ఒక సాంస్కృతిక ఆయుధంగా మారింది. అప్పుడు నిజాం, దొరల, రజాకార్ల నిర్బంధంలో ఆడబిడ్డలు బయటకు రావడమే కష్టం. ఆ సమయంలో చెరువు కట్టపై బతుకమ్మ ఆట పేరుతో చేరి, ఉద్యమ సమాచారాన్ని పంచుకునేవారు. అప్పటి పాటల బాణీలోనే తిరుగుబాటు సందేశాన్ని నింపారు. ముఖ్యంగా ఆడబిడ్డలను మేల్కొలిపిన పాట –

“కొంగు నడుముకు చుట్టవే చెల్లెమ్మా, కొడవళ్లు చేపట్టవే
దొరల గడీలు కూల్చే దాకా, దుక్కులు దున్నుదామే”

ఈ పాట బతుకమ్మ పాట బాణీలోనే పాడుకుంటూ, ఆడబిడ్డలను కేవలం పూల దగ్గర నుండి, చేతిలో కొడవలి పట్టే పోరాటం దాకా నడిపించింది. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి వీరుల కథలను బతుకమ్మ పాటల ద్వారానే ఊరూరా ప్రచారం చేశారు. అప్పుడు మగవారు తుపాకీ పడితే, ఆడవారు బతుకమ్మ పాటను ఆయుధంగా పట్టారు. ఈ వారసత్వమే మలిదశ తెలంగాణ ఉద్యమంలో (2001-2014) ట్యాంక్ బండ్ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ ఆత్మగౌరవ నినాదంగా మార్మోగింది.

నేటి ప్రశ్న – ఆడబిడ్డను బతకనిస్తున్నామా?

ఇంత గొప్పగా బతుకును పూజించే మనం, ఆడబిడ్డ బతుకును కాపాడుతున్నామా? గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (చీఖీనూ-5) ప్రకారం దేశంలో 1000 మంది పురుషులకు 1020 మంది స్త్రీలు ఉన్నప్పటికీ, పుట్టుక వద్ద 1000 మంది మగ శిశువులకు 929 మంది ఆడ శిశువులు మాత్రమే జన్మిస్తున్నారు. కేంద్ర సివిల్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ (జ=నా) 2024 నివేదిక ప్రకారం జాతీయ సగటు 933. తెలంగాణలో పరిస్థితి మరింత ఆందోళనకరం. జ=నా ప్రకారం 2019లో 1000 మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు జన్మించగా, 2024 నాటికి ఆ సంఖ్య 910కి పడిపోయింది. ఐదేళ్లలో 43 పాయింట్ల క్షీణత. చీఖీనూ-5 ప్రకారం రాష్ట్రంలో 0-6 ఏళ్ల చిన్నారుల లింగ నిష్పత్తి 894 మాత్రమే. ఇది దక్షిణాదిలోనే అత్యల్పం. కేరళ 970, కర్ణాటక 946తో ముందుండగా, తెలంగాణ వెనుకబడటం ఆలోచింపజేసే అంశం. బయట బతుకమ్మను బంగారు బొమ్మగా కొలిచి, కడుపులో ఆడబిడ్డను నిరాకరిస్తే ఆ పూజకు అర్థం లేదు. అందుకే “ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదివిద్దాం” అనేది నేటి బతుకమ్మ ఇచ్చే ప్రధాన పిలుపు కావాలి.

ప్రకృతి, జీవవైవిధ్య పరిరక్షణ సందేశం

బతుకమ్మ ఇచ్చే మరో గొప్ప సందేశం ప్రకృతి పరిరక్షణ. ఈ పండుగలో వాడే తంగేడు, గునుగు, బంతి, చేమంతి, గుమ్మడి, వాము, మందార పూలు అన్నీ మన పొలాల గట్లపై, చెరువు కట్టలపై పూసే స్థానిక పూలు. ఇవి మన నేల జీవవైవిధ్యంలో భాగం. వీటికి రసాయనాలు, ప్లాస్టిక్ అవసరం లేదు. అందుకే ఇది పర్యావరణ హితమైన పండుగ. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పోలిస్తే సహజ పూల బతుకమ్మ వల్ల కాలుష్యం తక్కువ, స్థానిక పూల రైతులకు ఉపాధి లభిస్తుంది. తంగేడు, గునుగు వంటి పూలకు ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేదం చెబుతుంది, కానీ వాటిని నేరుగా చెరువుల్లో వేయడం వల్ల నీరు శుద్ధి అవుతుందని చెప్పడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. అధిక సేంద్రియ వ్యర్థం నీటిలో ఆక్సిజన్ ను తగ్గిస్తుంది. అందుకే ప్రస్తుతం శాస్త్రీయంగా మేలైన పద్ధతి, పూలను సేకరించి కంపోస్ట్ ఎరువుగా మార్చడం. పూలు తిరిగి భూమిలోకి ఎరువుగా చేరినప్పుడే నిజమైన ప్రకృతి చక్రం పూర్తవుతుంది.

ముగింపు

బతుకమ్మ మనకు ఒకే మాట చెబుతుంది – బతుకును గౌరవించమని. ప్రకృతిని గౌరవించినట్లే, మన ఇంటి ఆడబిడ్డను గౌరవించమని. సద్దుల రోజున “ఒల్లి ఒల్లల్లి ఉయ్యాలో, సద్దులల్ల సల్లి ఉయ్యాలో” అంటూ సద్దులు కలిపి తినేటప్పుడు, అదే ప్రేమను, బాధ్యతను ఆడబిడ్డల పట్ల చూపుదాం. కొంగు నడుముకు చుట్టి కొడవలి చేపట్టిన ఆనాటి తెలంగాణ ఆడబిడ్డల స్ఫూర్తితో, నేడు కలం, కంప్యూటర్ చేపట్టి ఆడబిడ్డను ముందుకు నడిపిద్దాం. ఆడబిడ్డ బతికితేనే తెలంగాణ బతుకుతుంది. ఆడబిడ్డ నవ్వితేనే బతుకమ్మ నిజంగా పూస్తుంది. అదే ఈ తరం తెలంగాణ ఇవ్వాల్సిన నిజమైన నివాళి.

- లింగంపల్లి దయానంద్



- లింగంపల్లి దయానంద్
జన విజ్ఞాన వేదిక, తెలంగాణ సాంస్కృతిక కన్వీనర్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాలకుర్తి అక్టోబర్10(తెలంగాణ పత్రిక):



జనగామ జిల్లా పాలకుర్తి మండలం: మంచుపుల, శాతపురం దుబ్బతండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులతో కలిసి ప్రారంభించిన ఏపిఎం జ్యోతి బసు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు, ఏఈఓ దీపక్, సీసీ శ్రీనివాస్, వివో అధ్యక్షురాలు,సిఎలు, మహిళా సంఘ సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

రైతులకు కరెంటు ఇవ్వరు నీళ్లు ఇవ్వరా

-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.

-కెసిఆర్ రైతును రాజును చేస్తే, రేవంత్ ప్రభుత్వం రైతులను అరగోస పెడుతున్నారు.

ఎలిగేడు, అక్టోబర్10, (తెలంగాణ పత్రిక):-

బిఆర్ఎస్ పార్టీ రైతును రాజును చేస్తే, కాంగ్రెస్ పార్టీ రైతులను అరగోసపెట్టుకుంటూ బిచ్చగాళ్లను చేస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలిగేడు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపెల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి, స్థానిక మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి నాయకులతో కలిసి సబ్ స్టేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మన బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో రెప్పపాటు సమయంలో కూడా కరెంటు కోతలు లేకుండా ఉండేది అని 24 గంటల నాణ్యమైన కరెంటును రైతులకు అందించిన ఘనత కెసిఆర్ గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులను





అరగోసపెట్టుకుంటూ కరెంటు ఉత్పత్తిని పెంచకుండా పొలాలకు సరిపోయే విద్యుత్ అందించకుండా విద్యుత్ కోతలు పెట్టడం, ఎస్సారెస్పీ కాలువల ద్వారా ఇప్పటివరకు రైతులకు చుక్క నీరు కూడా అందించలేదని ఒక వైపేమో రైతుల పొలాలు ఎండిపోతున్నాయి, మరోవైపు కాంగ్రెస్ మంత్రుల, ఎమ్మెల్యేలు ఎలాంటి కరెంటు కోతులు విధించడం లేదని డబ్బా మాటలు చెప్పుకుంటున్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు నాణ్యమైన కరెంటును అలాగే పొలాలకు అవసరమైన యూరియా ఎరువులను నీరును ఎస్సారెస్పీ కాలువల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, సుల్తాన్పూర్ సర్పంచ్ బాబయ్య, ఉప సర్పంచ్ రమేష్ రావు, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, పోషాలు, రాజేశం, వినోద్, సంపత్, నారాయణ, సాయినాథ్, సది, కార్తీక్, టీత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దూరదృష్టితోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది

-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటులో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు.జయశంకర్ భూపాల పల్లి జిల్లా గా ఏర్పడి పది సంవత్సరాలు కానున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా నేడు భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ నుండి మెడికల్ కాలేజీ మీదుగా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ బాపు కెసిఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ క్రమంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ప్రో. జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

మారుమూల ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు పరిపాలనను చేరువ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు అనేది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని, ఈ ప్రాంత అభివృద్ధిపై కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాను జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలుగా విభజించాలనే ఆలోచన కేసీఆర్‌కు ముందుగానే ఉందని అప్పట్లో డెక్కన్ క్రానికల్‌లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు తనతో చెప్పినట్లు గుర్తుచేశారు. 2016 అక్టోబరు 11న కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ బాటలు వేశారని అన్నారు. ప్రో.జయశంకర్ పేరు మీద జిల్లా ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి సలహాలు, సూచనలు అందించిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును జిల్లాకు పెట్టడం ద్వారా కేసీఆర్ ఆయనకు





సముచిత గౌరవం కల్పించారన్నారు. భూపాలపల్లి ప్రజలు కేసీఆర్‌ను ఎప్పటికీ మరచిపోరని,ఆయనను తమ గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూపాలపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జిల్లా కలెక్టరేట్, పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం, ఆసుపత్రి, వైద్య కళాశాల, సింగరేణి కార్మికుల కోసం వెయ్యి నూతన క్వార్టర్లు, పేదల కోసం రెండు పడక గదుల ఇళ్లు, డిగ్రీ కళాశాల వంటి నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సౌకర్యాలు కల్పించారని చెప్పారు. గతంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలవాలంటే వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని, ఒక్కోసారి రెండు రోజుల సమయం పట్టేదని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే కలెక్టర్‌ను, ఇతర అధికారులను సులభంగా కలిసే అవకాశం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణలో గతంలో పది జిల్లాలు ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం వాటిని 33 జిల్లాలకు విస్తరించి పాలనను ప్రజలకు చేరువ చేసిందని పేర్కొన్నారు. మార్పు వస్తే ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. పాలన కంటే రాజకీయ విమర్శలు, ఎదురుదాడులకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిందని, కమీషన్లకు ప్రాధాన్యం ఇచ్చే పాలన సాగుతోందని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత పాలనలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు తెలంగాణ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. భూపాలపల్లి గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదగడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే పునాదిగా నిలిచాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గండ్ర అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం లో కీలక పాత్ర పోషించినట్లుగానే, సమైక్య పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆయనను తెలంగాణ బాపుగా భావిస్తున్నారని అన్నారు. విమర్శలు చేయడం కంటే గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని ప్రతిపక్షాలకు సూచించారు. జిల్లా ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలు గతాన్ని స్మరించుకోవాలని,అభివృద్ధి ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం సాయంత్రం:04:00 జూఎ కి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం 12వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజలను కలుసుకునే కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతోనూ సమావేశమై జిల్లా ఏర్పాటుతో వచ్చిన మార్పులు,అభివృద్ధి అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమానికి హాజరైన పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉమ్మడి జిల్లా సీనియర్ ఖో ఖో జట్ల ఎంపికకు విశేష స్పందన

- హాజరైన 80 మంది క్రీడాకారులు.

తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 10

జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి (పెద్దపల్లి జిల్లా మినహా) సీనియర్ ఖో ఖో జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రానికి సమీపంలోని లయోలా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ పోటీలకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల లోని వివిధ ప్రాంతాల నుంచి 50 మంది పురుషులు, 30 మంది మహిళలు హాజరయ్యారు. ఈ పోటీలను జిల్లా కోకో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాజీ సుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వై మహేందర్ రావులు క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కరీంనగర్ జిల్లా జట్లు ప్రతిభ చాటి విజేతలుగా నిలవాలన్నారు. ఎంపికైన జట్లు ఈనెల 29, 30 , 31 నవంబర్ 1వ





తేదీలలో నల్గొండ జిల్లాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్స్ ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మహిళలు, పురుషులకు వేరువేరుగా పోటీలను నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ రెఫరీస్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్, జిల్లా ఖో ఖో సంఘ ఉపాధ్యక్షులు ఆర్ ఐ ఆఫ్ పోలీస్ కుమారస్వామి, డాక్టర్ ఏ రవీందర్, జిల్లా ఖో ఖో సంఘ సభ్యులు కట్ట సంతోష్, బి శేఖర్, ఫిజికల్ డైరెక్టర్లు రేణుక, రాజబాబు, రవి, సీనియర్ క్రీడాకారులు కరుణాకర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడు సంతోష్ రెడ్డి

50 వ సారి రక్తదానంతో ఆదర్శం

కామారెడ్డి, అక్టోబర్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రక్త నిధి కేంద్రంలో ధర్మ రావు పేట గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి 50వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉన్నత స్థానంలో ఉండి ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా తన తోటి ఇంజనీర్లను, యువతకు రక్తదానం చేసే విధంగా అవగాహన కల్పించడం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సంతోష్ రెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు.సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ప్రమోషన్ పొంది కెనడాకు వెళ్తున్న సందర్భంగా రక్తదానం చేసి తన సామాజిక బాధ్యతను చాటుకోవడం జరిగిందని రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చే రక్తదాతలు లేకుంటే ఎంతో మంది ప్రాణాలను కోల్పోయే వారిని అన్నారు. రక్తదాత సంతోష్ రెడ్డిని అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేసి సన్మానించారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు



మాడుగులపల్లి// నల్గొండ//అక్టోబర్ 10:(తెలంగాణ పత్రిక):-

హాలియాలో నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకల్లో మాడుగులపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగులపల్లి మండలానికి చెందిన గోపాలపురం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వీరబోయిన నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసిం, నాయకులు తవిటి సైదులు, ఆవుల రవిలు భగత్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

-జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న: ఎస్సై షేక్ జుబేర్

తాసూర్:10అక్టోబర్(తెలంగాణ పత్రిక)



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై షేక్ జుబేర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శాంతియుత వాతావరణం లో దసరా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. మండపాల నిర్వహణలో నిబంధనలు పాటించాలని సూచించారు. మండపాల ఏర్పాటు అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత డీజేలు పూర్తిగా నిషేధమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈనెల 12న ముధోల్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ముధోల్:10అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ఈనెల 12వ తేదీ నుండి మండల కేంద్రమైన ముధోల్ లోని జడ్పిహెచ్ఎస్ పాఠశా ల మైదానంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు విష్ణు, అఫ్రోజ్ ఖాన్, మేరాజ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ బహుమతి రూ. 21వేలు, ద్వితీయ బహుమతి రూ. 11వేల తోపాటు షీల్డ్ లను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు రూ. 1100 ఎంట్రీ ఫీజును చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9542634841, 9704422402, 9032130589 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పాలకుర్తి నూతన ఎస్సైగా సృజన్ కుమార్

పాలకుర్తి, అక్టోబర్10(తెలంగాణ పత్రిక):

ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సై లను బదిలీ చేస్తు ఉత్తర్వులు వెలువడినాయి. అందులో భాగంగా పాలకుర్తిలో విధులు నిర్వహిస్తున్న పవన్ కుమార్ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. దేవరుప్పులలో విధులు నిర్వర్తిస్తున్న ఊర సృజన్ కుమార్ పాలకుర్తి నూతన ఎస్సైగా నియమితుల య్యారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పాడుపు భవిష్యత్తు అవసరాలను తీరుస్తుంది

-మగ్దుంపూర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు కడారి తిరుపతి రెడ్డి
-పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక భరోసా
-మృతుడి కుటుంబానికి రూ.1,13,654ల ఆర్థిక సాయం అందజేత



నంగునూరు, అక్టోబరు 10(తెలంగాణ పత్రిక):

నేటి పొదుపు భవిష్యత్తు అవసరాలకు ఆసరాగా నిలుస్తుందని మగ్దుంపూర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు కడారి తిరుపతి రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పురుషుల పొదుపు సంఘం సభ్యుడు బట్ట చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. సంఘం నిబంధనల ప్రకారం మంజూరైన మొత్తం రూ.1,13,654 ఆర్థిక సాహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. పొదుపు సంఘం సామూహిక నిధి క్లెయిమ్ మొదటి విడత రూ.35,000లు, రెండో విడత రూ.35,000లు, అభయ నిధి రూ.10,000లు, నియమిత పొదుపులు రూ.21,100లు, బోనస్ రూ.12,554లు కలిపి మొత్తం రూ.రూ.1,13,654లు అందించారు. ఈ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కడారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దుబారా తగ్గించుకుని పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలని కోరారు. పొదుపు చేసిన సభ్యుల కుటుంబాలకు ఆపద ఎదురైనప్పుడు పొదుపు సంఘాలు అండగా నిలిచి సామాజిక బాధ్యతను నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బచ్చన్నపేట రాజయ్య, పాలకవర్గ సభ్యులు తాటి పాముల రాజయ్య, ఎండీ మదార్, మంత్రి వినయ్, పిల్లి రాజు, బొల్ల చొక్కారెడ్డి, సంఘ గణకుడు జూప రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల శుభారంభం

-అంగరంగ వైభవంగా, భక్తి పారవశ్యంతో మొదలుకానున్న వేడుకలు



పాపన్నపేట, అక్టోబర్ 10:(తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి అంగరంగ వైభవంగా, భక్తి పారవశ్యంతో ప్రారంభం కానున్నాయి. జగన్మాత దుర్గాదేవి నవరాత్రి వేడుకల కోసం మండలంలోని ఆలయాలు, ప్రత్యేక ఉత్సవ మండపాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. నేడే తొలి రోజు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, ఘట స్థాపన (కలశ ప్రతిష్ట) కార్యక్రమాలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి (శైలపుత్రి దేవి)అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, సహస్ర నామార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వాహకులు నిర్వహించ నున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా మండపాలు ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

బస్టాండ్ సెంటర్‌లో గల ఆలయ స్థలానికి అడ్డంకులు తొలగించాలి

-బారికేడ్ల ఏర్పాటుపై భక్తులు, స్థానికుల ఆగ్రహం
-డిపో మేనేజర్ స్పందించి సమస్యను పరిష్కరించాలి
-ఆలయ సేవకుడు అత్తులూరి రాము డిమాండ్

కొత్తగూడెం, (తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో గల ఆలయ స్థలంలో ఆర్టీసీ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయడం పై స్థానికులు, భక్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 50 సంవత్సరాలుగా ఈ ఆలయంలో నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం ఆలయ స్థలంలో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆలయ సేవకుడు అత్తులూరి రాము ఆరోపించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అత్తులూరి రాము మాట్లాడుతూ.. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో గల ఆలయంలో గత ఐదు దశాబ్దాలుగా పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలోనూ ఆలయ



స్థలానికి సంబంధించి కొత్తగూడెం ఆర్టీసీ అధికారులతో సమస్యలు తలెత్తాయని, అప్పట్లో పోరాటం చేసి ఆలయాన్ని నిలుపుకున్నామని గుర్తుచేశారు. అయితే గత సంవత్సరం నుంచి ఆలయానికి సంబంధించిన స్థలంలో కర్రలతో బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ స్థలంలో బారికేడ్ల ఏర్పాటు వల్ల భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న విధంగానే ఆలయ స్థలాన్ని యథాతథంగా ఉంచడంతో పాటు, నీటి తొట్టె నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని బస్టాండ్ ప్రాంత ప్రజలు, భక్తులు కోరుతున్నారని తెలిపారు. ఆలయ స్థలానికి సంబంధించిన సమస్యపై ఆర్టీసీ డిపో మేనేజర్ తక్షణమే స్పందించాలని, అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అత్తులూరి రాము విజ్ఞప్తి చేశారు. ఆలయ స్థలాన్ని యథాతథంగా కొనసాగించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే మరోసారి ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లి న్యాయపరమైన మార్గాల్లో పోరాటం చేయడంతో పాటు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆలయ స్థలానికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించి, భక్తుల మనోభావాలను గౌరవించాలని స్థానికులు కోరుతున్నారు.

జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా వంశధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా మాదాసు శ్రీనివాస్

జగిత్యాల అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):



వంశీధర్ రెడ్డి



మాదాసు శ్రీనివాస్



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన జిల్లా పంచాయతీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. (టీ.పీ.ఎస్.ఎఫ్) (తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్) జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా వంశీధర్ రెడ్డి (కొత్త దామ్రాజ్ పల్లి పంచాయతీ కార్యదర్శి, మల్లపూర్ మండల్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదాసు శ్రీనివాస్ (చలిగల్ పంచాయతీ కార్యదర్శి, జగిత్యాల రూరల్ మండల్) ట్రెజరీగా గుగ్గిళ్ల నరేష్ (పంచాయతి కార్యదర్శి కోనాపూర్, సారంగాపూర్ మండల్) ఎన్నికయ్యారు. ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం మొదటి రోజు నుంచే పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలపై పోరాడుతుందని హక్కుల సాధనకు సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తుందని జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు హామీ ఇచ్చారు.

రేచపల్లిలో సారంగాపూర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ --4 ప్రారంభం

టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో సారంగాపూర్ ప్రీమియర్ లీగ్ (ఎస్.పి.ఎల్) సీజన్--4 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కరచాలనం చేసి అభినందించారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువత శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ ఐక్యత స్నేహభావం ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందుతాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. సీజన్--4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంతో రేచపల్లి గ్రామంలో క్రీడా సందడి నెలకొంది. ఈ పోటీల్లో వివిధ జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్ సర్పంచులు మ్యాకల శేఖర్ అరుణశేఖర్ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి నాయకులు తిరుపతిరెడ్డి టోర్నమెంట్ నిర్వాహకులు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ పండుగ

-జిల్లా ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు
-బతుకమ్మ నిమజ్జనం సమయంలో తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలి ...
-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక : అక్టోబర్ 10



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి, ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, అందంగా బతుకమ్మలను పేర్చి చిన్నా,పెద్ద తేడాలేకుండా మహిళలు ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవం, ఐక్యత, కుటుంబ అనుబంధాలు, ప్రకృతితో మానవాళికి ఉన్న విడదీయలేని అనుబంధాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వేడుకల అనంతరం గోదావరితో పాటు చెరువులు, కుంటలు, వాగుల వద్ద నిమజ్జనం చేసే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. నీటిలోకి లోతుగా వెళ్లకూడదని, చిన్న పిల్లలను నిమజ్జన ప్రాంతాల వద్దకు తీసుకెళ్లొద్దని స్పష్టం చేశారు. భద్రతా సూచనలు పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు . సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బతుకమ్మ పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. నిమజ్జన ప్రాంతాలలో మున్సిపల్, పంచాయతి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

తెలంగాణ సాంప్రదాయాలకు, ప్రతీక బతుకమ్మ పండుగ..

-మొగుళ్ల పల్లి మండల ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ చాట్ల విజయ- రవీందర్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10

సాంప్రదాయాలకు సంస్కృతికి, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతికగా నిలిచేది బతుకమ్మ పండుగ అని మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ అన్నారు, ఈ సందర్భంగా వారు మొగుళ్ళపల్లి మండల ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగ ప్రతి ఇంట ఆనందాన్ని నింపాలని అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు బతుకమ్మ వేడుకల అనంతరం నిమజ్జనం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మొగుళ్ల పల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు సూచించారు.

బతుకమ్మ, దసరా పండుగలకు అంగన్‌వాడీ కేంద్రాలకు 12 రోజుల సెలవులు

-లబ్ధిదారులకు ముందస్తుగా టేక్ హోమ్ రేషన్ పంపిణీకి అనుమతి

-అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల తరఫున మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు: డి. అన్నపూర్ణ

సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) -- జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్:

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం 12 రోజుల పాటు సెలవులు ప్రకటించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు సెలవులు మంజూరు చేస్తూ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 22వ తేదీ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు యథావిధిగా పనిచేయనున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేసిన విజ్ఞప్తులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సెలవుల సమయంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు సాధారణంగా అందించే వేడి భోజనానికి బదులుగా టేక్ హోమ్ రేషన్ ను ముందస్తుగా పంపిణీ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు తమ పరిధిలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, హెల్పర్లకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారులు , శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు ను శాఖ ఆదేశించింది.



అంగన్‌వాడీ చరిత్రలో ప్రత్యేక నిర్ణయం

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరిగానే అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కూడా బతుకమ్మ, దసరా సెలవులు మంజూరు చేయడంపై అంగన్‌వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పండుగలను తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకునేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్ర ప్రియదర్శిని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు డి. అన్నపూర్ణ మాట్లాడుతూ, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని సెలవులు ప్రకటించడం సంతోషకరమన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది పండుగలను సంతోషంగా జరుపుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

దుర్గామాత ప్రతిష్టకు సిద్ధమైన ఆలయాలు మండపాలు

కామారెడ్డి ,అక్టోబర్ 10, (తెలంగాణపత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో దసరా నవరాత్రి సందర్భంగా ప్రతి ఏటా దుర్గామాత ను ప్రతిష్ట చేసి తొమ్మిది రోజులపాటు రోజు ఒక కార్యక్రమం పూజలు చేస్తూ దుర్గామాతకు ప్రత్యేక అలంకరణలు చేస్తూ అమ్మవారికి భక్తులు తమ భక్తి భావాన్ని సమర్పించుకుంటారుస్థానిక చాముండేశ్వరి ఆలయం లో సైతం ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో అందంగా అలంకరించారు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు సిద్ధారెడ్డి భక్తులను కోరారు. యువకులు తొమ్మిది



రోజులపాటు మాల ధరించి నియమ నిష్టతో గడుపు తారు. అందులో భాగంగా ఈనెల 10వ తారీకు నుండి తొమ్మిది రోజులపాటు రంగ రంగా వైభవంగా జరి గే దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ రాం మందిర్ రోడ్ లో గల దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత ప్రతిష్టకు ప్రత్యేకమైన సెట ్టింగును ఏర్పాటు చేయిస్తున్నారు కలకత్తా నుండి వచ్చి న ప్రత్యేక నిపుణులతో ఈ అందమైన సెట్టింగ్ ను వేయిస్తు న్నారు చూపర్లను పెట్టే ఆకర్షించే విధంగా వారు ఆ సెట్టింగ్ ను రూపొందిస్తున్నారు. ప్రతిసారి దుర్గామాత సేవా సమితి వారు రంగ రంగ వైభ వంగా దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు అదేవిధంగా ఈసారి సైతం తాము నిర్వహించే దుర్గామాత నవరాత్రి ఉత్స వాలలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సేవాసమితి ప్రతినిధులు కోరారు.

బతుకమ్మ అది స్త్రీల ఐక్యత సంస్కృతిక వైభవం

-ఉమారాణి వైద్య అంగన్వాడి టీచర్

కామారెడ్డి,అక్టోబర్10,(తెలంగాణపత్రికజిల్లాప్రతినిధి)

బతుకమ్మ బతుకునుకొల్సే పండుగ బతకనిచ్చే తల్లిని శక్తి రూపంగాభావిస్తూలక్ష్మీ కొలు చు కుంటూ ఆటపాటలద్వారా పూజిస్తూ రకరకాల వంటలు సమర్పిస్తూమనకుఉన్నంతలో కొత్త బట్టలు నగ లు ధరిస్తూ ఆడబిడ్డల్ని పండగ ఆహ్వానిం చుకొని జరుపుకు నేగొప్పవేడు క బతుకమ్మ కు ముందు వచ్చే అమావాస్య రోజు పెద్దలఅమా వాస్య లేదా ఎంగిలి పూలబతు కమ్మగాపిలుచుకుంటారు.ఆనాటి నుండి నవమి వరకు 9 రోజు లు ఈ వేడుకలు కొనసా గిస్తారు. పండుగ పేరుతో పెద్ద బతుకమ్మ జరుపుకు ంటారు. తీరు తీర్పులతో తీరైన వంటల తో తీరైన పాటలతో కొలుస్తూ జీవితంలో ఎదురయ్యే సన్ని వేశాలతో కూడిన పాటలు, బతుకమ్మ పండుగ నాడు పడుకునే పాటలు పాడుకుం టూ ఆడుకుంటారు. పెద్దల అమావాస్య రోజు తెలంగాణ లో ఎంగిలిపూల బతుకమ్మగా పిలుస్తారు. ఆ పండుగ ఒకరో జు ముందే పూలను సేకరించి నీళ్లలో వేసి ఉదయం పూట పేర్చి బతుకమ్మతో పాటు పెద్ద లకు నైవేద్యం సమర్పిస్తారు. ఇ లా ఇలా తొమ్మిదిరోజులపాటు రకరకాలపూలతోబతుకమ్మను పేర్చి ఆడడంతో పాటు స్త్రీలురకరకాలవాయినా లు ఇచ్చుకుం టారు. మొద టిరో జుమొక్కలు తులసి ఆకులు సత్తుపిండిమొ దలైన వి, రెండ వ రోజు పప్పు బెల్లం ప్రసాదం గా మూడవ రోజు బెల్లం వేసి ఉడికించి న శనగపప్పు నాలుగవ రోజు నానిన బియ్యం, 5వ రోజు అట్లు పోసి ప్రసాదంగా పంచు కుంటారు, ఆరవ రోజు బతుక మ్మను పేర్చారు. మరియు ఆడా రు. ఆరోజు బతుక మ్మ అలిగిం ది అనే విశ్వాసం ఒకటి ఉంది. ఏడవ రోజు పప్పు బెల్లం కలిసి నముద్దలు ప్రసాదంగా తయారు చేసిపంచు కుంటారు. గతం లో ఇంచు మించు అన్నిప్రాంతా ల్లోతొమ్మిది రోజులు బతు కమ్మ లనిపించడం జరిగేది. ప్రస్తుతం కొన్ని ప్రాం తాల్లో తొమ్మిది రోజు లు బతుకమ్మలు పెరుస్తు న్నారు. ఎక్కువ ప్రాంతాల్లోపెద్దలఅమావాస్య రోజు సద్దుల బతుకమ్మ నాడు రెండు రోజులే బతుక మ్మ పేరిచి ఘనంగా జరుపు కుంటారు. తొమ్మిదో రోజున బతుక మ్మను సద్దుల బతుక మ్మ అంటా రు. ఈరోజు అధి కంగా ,పెద్దదిగా కనిపిస్తుంది. దసరా పండుగకు ముందు రోజు బతుకమ్మ పం డుగ ఈ రెండు రోజులు సంతోషాన్ని గడపడం కోసం పల్లెలు చేరే వాళ్ళతో ఊర్లన్నీ సుబ్బరంగా





ఉంటాయి.అయితే ఎక్కువ పూలతో ఈనాటి బతు కమ్మను చాలా పెద్దవిగా చేసి ఐదు రకా ల సదు లు కలిపి నైవేద్యం గా సమర్పి స్తారు.బతుకమ్మను పెంచే విధానం పూజించే తీరు ను బట్టి ప్రజలు ఆరాధించే శక్తి ఆరూపాన్ని కోరిందాఅనిపిస్తుంది. శ్రీ చక్రపాసనం సర్వోత్కృష్ట మైన శక్తారాధన విధా నాల్లో ఒకటిబతుకమ్మను పెంచేటప్పుడు కమల ం,షట్పక్షికం, అష్టద ళ పద్మాన్ని వేసిపేర్చడం జరుగు తుంది. శ్రీ చక్రంలోని ఇ మేరు ప్రస్తారశీ ఆకారాన్ని పోలి ఉం టుంది. శ్రీ చక్రంలోని కుండలిని యోగావిశేషశక్తిగాబతుకమ్మలో గౌరమ్మ ను నిలపడం జరుగుతుంది. బతుకమ్మను లక్ష్మి సరస్వతి దేవి గౌరమ్మ ప్రతిరూపంగా పూజిస్తారు. పాటలు పాడుతుంటారు ఎన్నో పాటలు పాడుతు న్నప్పటికీ చాలా ప్రాచుర్యంలో ఉన్న పాటల్లో ఈ క్రింది ది ఒక్కటి. శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ! చిత్రమై తోచునమ్మ గౌరమ్మ!! అంటూ సాగే ఈ పాట

భారతి సతివయ్యి
బ్రహ్మ కిల్లాలివై
పార్వతి దేవి వై
పరమేషు రాణి వై
భార్యవైతివి హరుణకు గౌరమ్మ !

అదేవిధంగా బతుకమ్మ ఆటలు ఆడుకునే మరో గౌరీ పాట

శ్రీ గౌరీ పూజ ఉయ్యాలో
చేయబునితివి వమ్మా ఉయ్యాలో !
కాపాడి మమ్మెలు ఉయ్యాలో
కైలాసవాసి ఉయ్యాలో
శశీకరీ పార్వతి ఉయ్యాలో
శంభుని రాణి ఉయ్యాలో
ధ్యానింతుము ఉయ్యాలో అంటూ

పడుతారు.బతుకమ్మ పండుగ రోజు సాయంకాలం గ్రామంలో గుడి ముందు కానీ గ్రామ చవడి లముందు కానీ అందరు కలిసి ఆడుకుంటారు. ఆడే చోట వెంపలి చెట్టు గాని, పిండి చెట్టు కానీ పెట్టి గౌరమ్మ నిలిపి పూజ చేసే ఆట మొద లు

పెడతారు. స్త్రీలు వలయ కారంగా నిలబడి కుడివైపు జరుగుతూ చప్పట్లు చారిస్తూ వంగిలేస్తూ ఒక స్త్రీ పాటచెప్తుం టే మిగతా వాళ్ళందరు పడుతుంటారు. ఇలా సాగే బతుకమ్మ ఆటపాటను గమని స్తే ఈ పండుగ ప్రయోజనం ఏమిటో అవుతుంది. అన్ని వర్గాల ప్రజలు ఆడుకోవడంతో సమిష్టి మానవ సంబంధాలు పెరుతాయి భారతదేశం ఔన్న త్యం, తెలంగాణ ప్రశస్తి ఈ సంస్కృతిక విశిష్టత. తరతరా లుగా కొనసాగుతుంది. కుటుంబ అనుబంధం చారిత్రకనేపథ్యంపౌరాణికకథలుమొదలైన పాటల వల్లరాబో యేతరా నికి మౌఖికంగా ఆచ రణాత్మకం గా ఆసాహిత్యాన్ని, వారస త్వాన్ని అందించిన వాళ్ళం కూడా అవుతాం. బతుకమ్మ ఆట తర్వాత స్త్రీలు కోలాటా లు వేస్తారు. ఈ కోలా టాలను కొన్ని చోట్ల కర్రలతో మరికొన్ని చోట్ల ఇత్తడి వెండి కోలాలతో మరికొన్ని ప్రాంతా లతో చేతుల తో వేస్తూ ఆనం దిస్తారు. ఈ కోలాటం పాటలు రసరమ్యంగా ఆనందంగా వినోదాత్మకంగా ఉంటాయి. శ్రీమంతి వనంలో భామలు తెలియకుంటలోన, భామలు పూలలాడినారు అంటూ గొల్లభామలు కృష్ణుని పాటలు, రాత్రి వచ్చిన సాంబశివుడు ఎంతటిమాయలవాడయ్యిఅనేశివమహాత్యం తెలిపే పాట లు చిత్తుచిత్తుల బొమ్మ శివుడీ ముద్దుల గుమ్మా అంటూ అనే పాటల పాడుకుం టారు. ఈ పండుగ వేళ చేసే ప్రతి పని ఆటపాట అన్నిమానవ జీవి తంలోని సన్నివేశాలను ము ఖ్యంగా స్త్రీలు కోరుకునే పేరం టాలు సౌభాగ్యాలను చిత్రి స్తాయి. వినవంతుని ఇంట్లో పుట్టి హిమవంతుని ఇంట్లో పెరిగిఅంటూసాగేపాటలస్త్రీలఉద్దేశాలనుతేటతెల్లంచే స్తాయి.బతుకమ్మకుగునగపువ్వు,తంగేడు పువ్వుబంతి,చామంతి పూ లువాడుతారు.పూలుదొరకడం ఖరీదు ఎక్కువ అవ్వడంతో కాగితంబతుకమ్మ లు పెరుస్తు న్నారు.

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ...గడ్డం వేణుగోపాల్ రెడ్డి

మాడుగులపల్లి// నల్గొండ//అక్టోబర్ 10: (తెలంగాణ పత్రిక):-



మాడుగులపల్లి మండలంలోని, ఆడ పడుచులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ శుభాకా ంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా, ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరి ంచుకుని మండల ప్రజలకి గడ్డం వేణుగోపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని గడ్డం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు జరుపుకోవడం తెలంగాణ ప్రత్యేకత అని తెలిపారు. తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప సంప్రదాయం మన సంస్కృతిని భావితరాలకు పరిచయం చేస్తూ, తెలంగాణ ఆత్మగౌర వాన్ని ప్రపంచానికి చాటిచెబుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఐక్యతకు, ఆత్మగౌర వానికి, కుటుంబ బంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.

పితృదేవతల పేరున అన్నప్రసాదం పంపిణీ

-వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున పంపిణీ



నేరేడుచర్ల అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

పితృదేవతలను స్మరిస్తూ నలుగురికి అన్న ప్రసాదం పంపిణీ చేయడం ఆనందాన్నిస్తుందని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవ కమిటీ సభ్యులు తెలిపారు.. నేరేడుచర్ల పట్టణంలో శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో ఉదయం మహా అల్పాహారం 500 మంది మధ్యానం మహా అన్నాస ంత్పరణం దాదాపు 600 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ అన్న ప్రసాదాన్ని అందించే కార్యక్రమం ప్రతి అమావాస్య నాడు రెండు సంవత్సరాల నుండి దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు సేవా కమిటీ వారు తెలిపారు. పితృదేవతల పేరుమీదా ఈ రోజుఅన్నదానం చేయటం చాలా మంచి రోజు అని దాతల అందరికి కమిటి వారు పేరు పేరున వారికి చెతులెత్తి శతకోటీ నమస్కారాలు తెలియ చేయుచున్నారు. మన తెలంగాణాలో ఇంత గొప్పగా జరిగేది మన నేరేడుచర్లలోనే. కావున ఇట్టి కార్యక్రమాలలో పాల్గొన్నా వారు. రాచకొండ శ్రీనివాసరావు. వుట్కూరి నటరాజు. కందిబండ శ్రీనివాసరావు. వుప్పల పుల్లయ్య. పోలిశెట్టి వెంకటశ్వర్లు .రాచకొండ రాంచంద్రరావు. తాళ్లూరి లక్ష్మినారయణ. తడక మళ్ల లక్ష్మీనర్సిం హస్వామి.భోనగిరి అంజయ్య. పోతుగంటి సత్యనారయణ . జులురి అశోక్ .తడకమళ్ల పరమేశం. నిలా రాంమూర్తి. కట్టమూరి మధు .గరిణె వెంకన్న . అనంతుల సత్యనారయణ .జగిని సురేశ్. పోలిశెట్టి అశోక్. రాచకొండ విజయ్. ఓరుగంటి గణేశ్. నిలా శ్రీనివాస్.గుండా సత్యనారయణ . గుంటూరు రవి. విరవెల్లి శ్రీనువాస్. పాలు వాయిగోపా లకృష్ణ. చారగుండ్ల వెంకటేశ్వర్లు.చెరుకు రాము. వెంపటి సత్యం .గజవెల్లి నర్సింహ్మారావు . రాచకొండ సురేశ్. బొడ్డు నాగేశ్వరావు. గరిణె వాసు .కొక్కుండ్ల వెంకటేశ్వర్లు చెక్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంను సందర్శించిన

-దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

జగిత్యాల, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గోదావరి పుష్కరాల స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు సందర్శించారు. కమిష నర్ కు ముందుగా దేవస్థానం సాంప్ర దాయం ప్రకారం పూర్ణ కుంభంతో మేళతాలాలతో స్వాగతం పలికి అర్చకులు ఆశీర్వచనం ఇచ్చారు. దేవస్థానం పక్షాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం ప్రసాదం చిత్ర పటం ఇచ్చి సన్మానించారు. అనంతరం గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ఇరిగేషన్ దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అనంతరం దేవస్థానంలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి దేవస్థానంను గోదావరి వద్ద గల ఘాట్లను పర్యవేక్షించి పలు సలహాలు సూచనలు చేశారు.

ఆడపడుచుల ఆత్మ గౌరవం బతుకమ్మ

-బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం..
-అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు....
-ఆడపడుచులందరూ పాల్గొని విజయవంతం చేయాలి...
-మున్సిపల్ ఛైర్పర్సన్ ఎర్నేని కుసుమ



కోదాడ, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక ,) :

బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల సౌందర్యానికి ప్రతీక. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్యం, స్త్రీల సృజనాత్మకతను చాటిచెప్పే అద్భుతమైన పండుగ బతుకమ్మ అని మున్సిపల్ ఛైర్పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. శనివారం కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... మహిళా మణులు అందరికీ బతుకమ్మ పండుగ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే "బతుకు అమ్మా!" అని అర్థం. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి, వివిధ రకాల కాలానుగుణ పూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ రోజు వారి విశిష్టత గురించి వివరించారు.

బతుకమ్మ పండుగ విశిష్టత

ప్రకృతి ఆరాధన తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో ప్రకృతిని పూజించడం జరుగుతుందన్నారు. గౌరీదేవిని పూజిస్తూ మహిళల జీవన సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సును ఆకాంక్షించడం స్త్రీల గౌరవం అని అన్నారు. కులమత భేదాలు లేకుండా మహిళలంతా ఒకచోట చేరి పండుగ జరుపుకోవడం బతుకమ్మ ప్రత్యేకత అన్నారు. జానపద పాటలు, ఆటలు, సంప్రదాయ దుస్తులు, పూల అలంకరణలతో ప్రాంతీయ వారసత్వాన్ని కాపాడుకోవడం, స్థానికంగా లభించే పూలను ఉపయోగించడం ద్వారా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేయడం, బతుకమ్మను సాధారణంగా ఆశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. ప్రతి రోజుకు ఒక ప్రత్యేకమైన పేరు, నైవేద్యం, ఆచార ప్రాధాన్యం ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు కౌన్సిలర్ వంగూరి గోపి, కొల్లు చత్రయ్య, మందలపు శేషయ్యఃు, మైలారి శెట్టి భాస్కర్, మల్లె కొండలు, ఎర్నేని రత్న కుమార్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది రోజుల బతుకమ్మ వివరాలు :

బతుకమ్మ పండగ షురూ.. తొలి రోజు విశిష్టత :

1. ఎంగిలిపూల బతుకమ్మ
2026 అక్టోబర్ 10 మహాలయ అమావాస్య :
బతుకమ్మ పండుగకు ఇది తొలి రోజు. తంగేడు, గునుగు తదితర పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజిస్తారు.
నైవేద్యం: నువ్వులు, బియ్యంపిండి లేదా నూకలతో చేసిన పదార్థాలు.
2. అటుకుల బతుకమ్మ : అక్టోబర్ 11
కుటుంబంలో సుఖసంతోషాలు, శ్రేయస్సు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తారు.
నైవేద్యం: అటుకులు, బెల్లం, ఉడికించిన పెసరపప్పు లేదా శనగపప్పు.
మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ.. ఏం చేస్తారంటే!! ।
3. ముద్దపప్పు బతుకమ్మ..
అక్టోబర్ 12
అమ్మవారి అనుగ్రహంతో ఆరోగ్యం, ఆనందం, కుటుంబ ఐకమత్యం కలగాలని కోరుకుంటారు.
నైవేద్యం: ముద్దపప్పు, పాలు, బెల్లం.
4. నానబియ్యం బతుకమ్మ
అక్టోబర్ 13
ధాన్యసంపద, కుటుంబ సౌభాగ్యం, సమృద్ధి కోసం గౌరమ్మను కొలుస్తారు.
నైవేద్యం: నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం.
5. అట్ల బతుకమ్మ
అక్టోబర్ 14
స్త్రీలు సంప్రదాయంగా బతుకమ్మ పాటలు పాడుతూ, గౌరమ్మకు పూజలు చేసి కుటుంబ క్షేమాన్ని కోరుకుంటారు.
నైవేద్యం: అట్లు లేదా దోశలు.
6. అలిగిన బతుకమ్మ
అక్టోబర్ 15
సంప్రదాయంలో ఈ రోజును విశ్రాంతి దినంగా భావిస్తారు. కొన్ని కుటుంబాల్లో బతుకమ్మ ఆడటం, నైవేద్యం సమర్పించడం చేయరు.
నైవేద్యం: సాధారణంగా ప్రత్యేక నైవేద్యం ఉండదు.
7. వేపకాయల బతుకమ్మ
అక్టోబర్ 16
ప్రకృతి ప్రసాదించిన పూలతో అమ్మవారిని పూజించి ఆరోగ్యం, శుభం కలగాలని కోరుకుంటారు. నైవేద్యం: వేప కాయల ఆకారంలో తయారు చేసిన బియ్యప్పిండి వంటకాలు.
8. వెన్నముద్దల బతుకమ్మ..
అక్టోబర్ 17
గౌరమ్మకు వెన్నముద్దలను సమర్పిస్తూ కుటుంబ సౌఖ్యం, సౌభాగ్యం కోసం ప్రార్థిస్తారు. నైవేద్యం: వెన్న లేదా నెయ్యి, నువ్వులు, బెల్లంతో చేసిన ముద్దలు.
9. సద్దుల బతుకమ్మ
2026 అక్టోబర్ 18 ప్రధాన వేడుక
ఇది బతుకమ్మ పండుగలో అత్యంత వైభవంగా జరిగే రోజు. పెద్ద బతుకమ్మలను పేర్చి, సామూహికంగా పాటలు పాడి, ఆటలు ఆడి, చివరగా సంప్రదాయం ప్రకారం నీటిలో నిమజ్జనం చేస్తారు. నైవేద్యం: ఐదు రకాల సద్దులు --- పెరుగన్నం, పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం.
ఇవి బతుకమ్మ పండుగ విశేషాలు....

ఇందిరాగాంధీ స్టేడియంలో మళ్లీ దసరా ఉత్సవాలు

-ఘనంగా లేజర్ షో నిర్వహిస్తాం

కామారెడ్డి ,అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీస్టేడియంలో 78 లక్షల రూపాయలతో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పనులకు శనివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ ఏడాది దసరా ఉత్సవాలను షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తెలిపారు. శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో 78 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఫ్లడ్‌లైట్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దసరా ఉత్సవాల పునఃప్రారంభంపై వివరాలు వెల్లడించారు.

కరోనా కారణంగా నిలిచిపోయిన ఉత్సవాలు పునఃప్రారంభం.

షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో ఏటా దసరా ఉత్సవాలు, రావణ దహనం, లేజర్ షో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారమని షబ్బీర్ అలీ గారు గుర్తుచేశారు. కరోనా మహమ్మారి కారణంగా ఈ కార్యక్రమాలకు విరామం ఏర్పడిందని తెలిపారు. ఈ ఏడాది నుంచి తిరిగి దసరా ఉత్సవాలను ప్రారంభించి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



చేస్తున్నామని చెప్పారు.

1990లో ప్రారంభమైన దసరా ఉత్సవాల ప్రస్థానం.

1990లో తొలిసారిగా మల్లన్నగుట్ట వద్ద రావణ దహనం, లేజర్ షోతో దసరా ఉత్సవాలను ప్రారంభించినట్లు షబ్బీర్ అలీ గారు తెలిపారు. అనంతరం నాలుగు సంవత్సరాల పాటు సీఎస్సీ గ్రౌండ్‌లో ఉత్సవాలు నిర్వహించామని, ఇందిరాగాంధీ స్టేడియం అందుబాటులోకి వచ్చిన తర్వాత సుమారు 20 సంవత్సరాల పాటు అక్కడే దసరా వేడుకలను ఘనంగా నిర్వహించామని వివరించారు.

త్వరలో ఉత్సవ కమిటీ ఏర్పాటు.

దసరా ఉత్సవాల నిర్వహణ కోసం త్వరలో ప్రత్యేక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తామని షబ్బీర్ అలీ గారు తెలిపారు. కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించి, కామారెడ్డి పట్టణ ప్రజలకు పండుగ



వాతావరణాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పూర్తయితే క్రీడాకారులకు, క్రీడా కార్యక్రమాలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధితో పాటు దసరా ఉత్సవాల పునఃప్రారంభం ద్వారా పట్టణ ప్రజలకు మరింత ఉత్సాహభరితమైన వేడుకలను అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ కౌన్సిలర్లు అన్వార్, షేరు, సత్యం, సిద్దిక్, అంజాద్, యూనుస్, చిట్టిబాబు, గంగాధర్, గూడెం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, రాజగౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, సుతారి రమేష్, భూమని బాలరాజు, అనుమాల రాము కుమార్, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, కన్నయ్య, నరేందర్ రెడ్డి, గొనె శ్రీనివాస్, ముబషీర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ

-తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం ఉన్న మహిళలందరికీ ఆయన హృదయపూర్వక శు



భాకాంక్షలు తెలిపారు. అటుకుల బతుకమ్మ బతుకమ్మలతో తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాలు ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, మహిళల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ, బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటాలని పిలుపునిచ్చారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగానికి తీపికబురు చెప్పిన ప్రభుత్వం

-మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విన్నపాన్నికి స్పందించిన తెలంగాణ ప్రభుత్వం
-ఈనెల 12న, ఎడమ కాలువకు సాగర్ జలాలు విడుదల

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 10:(తెలంగాణ పత్రిక):-

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులు పంటలను కాపాడుకోవడంతో పాటు రాబోయే వేసవిలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 12వ తేదీ కాలువకు నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సాగు నీరు లేక పొలాలు నెర్రెలు వారి ఎండుతున్న చెరువుల్లో కుంటల్లో నీరు లేక అడుగంటిపోతున్న భూగర్భ జలాలతో ఒట్టిపోతున్న బోర్లు ఎల్ నినో ప్రభావంతో చలి పుట్టాల్సిన శీతాకాలంలో ఎండాకాలాన్ని తలపిస్తున్న మండుతున్న ఎండలు ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజల ఇక్కట్లను గమనించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రభుత్వానికి పరిస్థితిని విన్నవించడంతో స్పందించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో ఈనెల 12న సాగర్ ఎడమ కాలువకు కృష్ణా జలాలను విడుదల చేయాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇ ఎన్ సి



అధికారులను ఆదేశించారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఆయకట్టు రైతాంగం పేరుగాంచింది. కానీ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లో సాగునీరు తగినంత లేకపోవడంతో పరిస్థితి భిన్నంగా మారింది. ముందుగానే సాగులోకి దిగిన రైతాంగం కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తుండగా, భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటికి కటకట లాడాల్సిన దుస్థితి అనేక గ్రామాల్లో నెలకొంది. క్షేత్రస్థాయిలో నిత్యం పర్యటించే ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిస్థితిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, ప్రభుత్వానికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.




నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి తన అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు సుముఖత తెలిపిన ప్రభుత్వానికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కృతజ్ఞతలు తెలిపారు. విడుదలైన నీటితో ముందుగా చెరువులు కుంటలు నింపుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లు రికవరీ అవుతాయని, నీటి వృధాను అరికట్టేందుకు రైతులు ప్రజలు కృషి చేయాలని కోరారు.

కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో 18 కిలోల ఎండు గంజాయి పట్టివేత

-రూ.9 లక్షల విలువైన గంజాయి స్వాధీనం
-మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్

కామారెడ్డి ,అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ శాఖ జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 18 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని, అక్రమంగా గంజాయి తరలిసు న్న మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సు మారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపా రు.దసరా పండుగ నేపథ్యంలో అక్రమ మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ సూపరింటె ండెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా, తనిఖీలు చేపట్టారు. నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గం జాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేర కు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో



కానిస్టేబుళ్లు అమృత్ రెడ్డి, శిరీష, రాజు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్) సిబ్బంది సహకరించారు.తనిఖీల సమ యంలో అనుమానాస్పదంగా కనిపించి అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించిన వ్యక్తిని అధికారులు తనిఖీ చేయగా, అతని వద్ద 18 కిలోల ఎండు గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అశోక్ (26)గా గుర్తించామని, అతను మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినికి చెందిన వ్యక్తి అని అధికారులు వెల్లడించారు. ఒడిశాలోని టిట్లాగఢ్ ప్రాంతం నుంచి నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజా యిని తీసుకొని సోలాపూర్‌కు తరలిస్తున్నట్లు ప్రాథ

మిక విచారణలో వెల్లడైందని తెలిపారు. అక్రమ మాదక ద్రవ్యాలపై సమాచారం అందించండి దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమంగా నాటుసారా తయారీ, విక్ర యాలు, గంజాయి రవాణా, ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారి ముకు ంద రెడ్డి, కోరారు. సమాచారం అందించేందుకు టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 2523 కు కాల్ చేయ వచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివ రాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమ కార్య కలాపాలపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. పండుగ సమయంలో అక్రమ మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

గొర్ల ఇంద్రారెడ్డి ఆశయ స్ఫూర్తితో, పేద ప్రజల హక్కుల కొరకు కృషి చేయలి

- జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 10:(తెలంగాణ పత్రిక):-

సిపిఎం సీనియర్ నాయకులు, తెలంగాణ రైతు సంఘం నాయకులు, నల్లగొండ జిల్లా రైతాంగ పోరాటాల వారసత్వం తో ఈ ప్రాంతం లో సిపిఎం నిర్మాణం కోసం చివరి వరకు కృషి చేసిన కామ్రేడ్ గొర్ల ఇంద్రారెడ్డి 5వ వర్ధంతి సభ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం లో వారి స్థూపం వద్ద వారికీ నివాళులు అర్పించి వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ గొర ఇంద్రారెడ్డి తన జీవితాంతం పేద ప్రజల, రైతాంగ, వ్యవసాయ



కార్మికుల కోసం, భూమి కోసం, రైతు హక్కులు రక్షించబడాలంటే ఎర్రజెండా ఒక్కటే మార్గమని నమ్మి ఆ జెండా నీడ కింద పోరాడాడని కొనియాడారు. రైతు సంఘం నిర్మాణంలో, పార్టీ నిర్మాణంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయన నిబద్ధత, నిరాడంబరత, క్రమశిక్షణ నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ఈ నేపథ్యంలో గొర్ల ఇంద్రారెడ్డి చూపిన పోరాట స్ఫూర్తితో రైతు సంఘాన్ని, సిపిఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్ జిల్లా కమిటీ సభ్యులు సీతారాములు, మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు జిల్లా నగేష్, శాఖ కార్యదర్శిలు పంగా అశోక్, పుల్లయ్య, సోమయ్య, కుమ్మరి సైదులు, జానమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ పాలమాకుల జంగయ్య పుట్టినరోజు వేడుకలు



రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శంషాబాద్ మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి నర్రా గిరి ఆధ్వర్యంలో ఎలైట్ హోటల్ లో కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, పానుగంటి పర్వతాలు, ఓరుగంటి యాదయ్య,టి రామకృష్ణ,శేర్లింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్ శంషాబాద్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

-ఒకరికి రూ.1,000 జరిమానా.. మరో ఆరుగురికి రూ.4,000 జరిమానా

-ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు

సూర్యాపేట జిల్లా కేంద్రం, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) -- జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్:

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బి. యాదవేంద్ర రెడ్డి హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిని అక్టోబర్ 9, 2026న కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ కేసుల్లో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి



గోపు రజిత తీర్పు వెల్లడిస్తూ, ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా, మరో ఆరుగురికి కలిపి రూ.4,000 జరిమానా విధించినట్లు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. పోలీసులు నిర్వహించే వాహన తనిఖీలు ప్రజల ప్రాణాలను రక్షించేందుకేనని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రత కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

తన కోపమే తన శత్రువు అని ఎందుకు అంటారు?

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,అక్టోబర్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మీరు పిల్లలుమార్పు మీ దగ్గరే ప్రారంభం కావాలి ప్రయత్న పూర్వకంగా కొన్ని మంచి లక్ష ణాలు పసి వయసులోనే అల వాటు చేసుకోవాలి. దీనికి ఉప కరించేవి పెద్దలు, గురువులు చెప్పే మాటలు అలాంటిదే శత క నీతి కూడాఇప్పడు మనం తెలుసుకుంటున్న తన కోపమె తన శత్రువుసూక్తి సుమతీ శత కంలోనిదిమనకోపంఎక్కువగా మనల్నే నష్టపరుస్తుంది,మనం ప్రశాంతంగా ఉంటేమనం నేర్చు కునే విషయాలపట్ల మనకు ఏ కాగ్రతకుదు రుతుంది.ఎదుటివారు కష్టంలో ఉంటే ఆదుకునే మనస్తత్వాన్నిపెంపొందించుకోవాలి. అంటూ మన సంతోష మే మనకు స్వర్గం, మన దుఃఖమే మనకు నరకం అంటారు బద్దెన పోతన ఓ మాటంటారు. వ్యాప్తిం బొందక వగవక ప్రాప్తంబగు లేశమైన బదివే లనుచుందృప్తిం జెందని మనుజుడు సప్తద్వీపముల నయినజక్కంబడునేఅంటేలభించినది కొంచెం అయినా అదే పదివేలుగా భావించి తృప్తి పొందాలి. అలా తృప్తి పడనివారికి సప్తద్వీపాల సంపదలు వచ్చిపడినా కూడా తృప్తి తీరదు అంటారు.నన్ను ప్రేమగా చూసుకునే తల్లిదండ్రు లున్నారు, నాకు మంచి స్నేహి తులున్నారు. నేను మంచి పా ఠశాలలో చదువుతున్నా.నాకు మంచిగు రువులున్నారు..అలా మనకు ఉన్నవేవో వాటిలోని



మంచిని తలుచుకుంటూ మన ప్రయత్నం, మన అభ్యాసంమటు కు నిజాయితీగా చేయాలి. ఇది చేయకుండా అంటే ఉన్న వాటిలోని మంచిని చూడ కుం డా లేనివి ఏవో పనిగట్టుకుని ప్రతిక్షణం గుర్తు చేసుకుంటూ ఏడుస్తూ కూర్చుంటేఏమొస్తుం దిఉన్న పుణ్యకాలంగడిచిపోతుంది.అలా నిత్యం దిగాలుగా ఉండి చేతిలో ఉన్న సమయా న్ని కూడా వృథా చేసు కునే వా డిని ఆ దేముడు కూడాకాపాడ లేడునిన్ను సంతోషంగా కానీ దుఃఖంతో కానీ ఉంచేది నీ మ నసే. దానిని అదుపు చేసుకో, దానికి నచ్చ చెప్పు. దాని మా ట నీవు వినడం కాదు, నీ మా ట అది వినేటట్లు చేసుకో. అ ది నీ చేతిలో ఉంది. అది ఇత రుల వల్ల సాధ్యం కాదు.అలా ఆలోచించి నిత్యం తృప్తిగా,సం తోషంగా ఉంటూ పనులుచక్క బెట్టుకుం టుంటేఅదేనీకుస్వర్గంమీకొకరహస్యంచెబుతామనం అందరం చెప్పుకునే స్వర్గలో కం శాశ్వతం కాదు మనం చేసి న మంచి పనుల వల్ల మనం స్వర్గం చేరుకునేదినిజమేఅయి నా అది మన ఖాతాలో పుణ్యం ఉన్నంతవరకేఅది అయిపోగా నే మనం పడిపోతాం.కానీఇక్క డ ఈ మనుష్యజన్మనీకుదక్కిం ది,84 లక్షల జీవరాశుల్లో దేని కీ దక్కని అదృష్టం వల్ల నీకు దక్కిన ఈ జన్మ సార్థకం చేసు కోవాలంటే నీవు దొరికిన దాని తో తృప్తివడి నిత్యం సంతోషం గా ఉంటేనీ జీవితాంతం అలా ఉండగలిగితే ఇక్కడే నీకు స్వ ర్గ సుఖాలు లభించినట్లు.అలా కాక నా స్నేహితుడు మంచి మార్కులతో ఉత్తీర్ణుడవు తు న్నాడు,నేనుకాలేకపోతున్నాఅని తలుచుకుంటూ నువ్వు ఏడుస్తూ కూర్చుంటే నీ నర కాన్ని దేముడు కాకుండా నీవే సృష్టించు కున్నట్లయింది. జన్మజన్మల కూ నీవు కూడా సంతోషంగా ఉండాలంటే, నీకు కూడా నీ స్నేహితుడి లాగా సరస్వతీకటాక్షం పొందాలంటే.. కష్టపడు, బాగా చదువు.ఈ జన్మలో నీకు వచ్చిన విద్య పదిమందికి పంచు, కష్టంలో ఉన్నవాడికినీకుచేతనయినంత సహాయం చెయ్యి. నిత్యో త్సాహంతో ఉండు. ఫెయిల్ అయ్యావు.అంత మాత్రానికే లోకంతల్ల కిందులయిపోయినంతగాది గాలు పడొద్దు అబ్దుల్ కలాంగారు.. ఎఫ్.ఎ..ఐ.ఎల్.. ఫెయిల్ అంటే ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్. అన్నారు. అంటే నీవు నేర్చుకోవడానికి నీవు చేసిన మొదటి ప్రయత్నం అది అన్నారు ఇప్పు డు నీవేంచేయా లి.. రెండో ప్రయత్నం.పట్టుదల తో, ఏకాగ్రతతో సాధించుమం తే తప్ప నీ అరచేతిలో నీవు సృష్టించుకోగలిగిన స్వర్గాన్ని నీవే కిందకు నెట్టేసి నరకాన్ని చేతులారా తెచ్చిపెట్టుకోవద్దు.

కోదాడ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ఈయూ--టీఎంయూ--ఎన్ఎంయూ కూటమి ఘన విజయం!

-క్లాస్--3లో బస్సు గుర్తుకు 165 ఓట్లు.. 71 ఓట్ల మెజార్టీ

-క్లాస్--6లో నిచ్చెన గుర్తుకు 159 ఓట్లు.. 62 ఓట్ల ఆధిక్యం

-261 ఓట్లకు 259 ఓట్లు పోలింగ్.. ఉత్సాహంగా పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు

సూర్యాపేట, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) -- జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్:

కోదాడ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉద్యోగుల యూనియన్ ఎన్నికల్లో ఈయూ (ఎంప్లాయీస్ యూనియన్), టీఎంయూ, ఎన్ఎంయూ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. క్లాస్--3, క్లాస్--6 విభాగాల్లో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించి ఉద్యోగుల మద్దతును చూరగొన్నారు. ఎన్నికల్లో ఆర్టీసీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

క్లాస్--3లో బస్సు గుర్తుకు భారీ మెజార్టీ

క్లాస్--3 విభాగంలో బస్సు గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులకు 165 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి



టిడబ్ల్యూ యూనియన్‌కు చెందిన బాణం గుర్తు అభ్యర్థులకు 94 ఓట్లు పోలయ్యాయి. దీంతో బస్సు గుర్తు అభ్యర్థులు 71 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.

క్లాస్--6లో నిచ్చెన గుర్తు అభ్యర్థుల విజయం

క్లాస్--6 విభాగంలో నిచ్చెన గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులకు 159 ఓట్లు వచ్చాయి. ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్‌కు చెందిన ధర్మచక్రం గుర్తు అభ్యర్థులకు 97 ఓట్లు లభించాయి. దీంతో నిచ్చెన గుర్తు అభ్యర్థులు 62 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రెండు విభాగాల్లోనూ కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో యూనియన్ ప్రతినిధులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు.

261 ఓట్లకు 259 ఓట్లు పోలింగ్

కోదాడ ఆర్టీసీ డిపోలో మొత్తం 261 ఓట్లకు గాను 259 ఓట్లు పోలయ్యాయి. దాదాపు 99.2 శాతం పోలింగ్ నమోదైంది. అధిక సంఖ్యలో ఉద్యోగులు ఓటింగ్‌లో పాల్గొనడం ఎన్నికలపై వారికున్న ఆసక్తిని, యూనియన్ ప్రతినిధుల ఎంపికలో వారి చొరవను తెలియజేసింది.ఎన్నికల్లో విజయం సాధించిన ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ కూటమి ప్రతినిధులు ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ ఎన్నికల సందర్భంగా గురు లక్ష్మి, తోళ్ల భవాని, చుక్కమ్మ, రాణి, రేవతి, రేణుక, వాణి, రాజ్యలక్ష్మి, ఎం. రేణుక, విజయలక్ష్మి, ఝాన్సీ, ఎస్.కె. అబ్దుల్లా, ఎస్. జానయ్య, ఎస్.ఎస్. గౌడ్, ఎస్. వెంకన్న, జమాల్ గౌడ్, ఆయు, ఏ. శ్రీను, కే. ఉప్పలయ్య, బి. పాండు, ఎస్.ఎస్. రావు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

మొట్లపల్లి గ్రామంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

-గ్రామ ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు హనుమాన్ టెంపుల్ ముందు మహిళలు ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు. తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి ఒక్కచోట పెట్టి ఆటలాడారు. సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి బతుకమ్మ ఆడే మహిళలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుదారులకు అలర్ట్!

-ఆధార్ వివరాలు సరిపోలకపోతే దరఖాస్తులు నిలిచిపోయే అవకాశం

-ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీలోనూ జాప్యం



సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునే వాహనదారులకు ఆధార్ అథెంటికేషన్ సమస్యలు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ ఆన్‌లైన్ సేవల్లో ఆధార్ ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ రికార్డుల్లోని పేరు, ఇతర వ్యక్తిగత వివరాలు సరిపోలకపోతే దరఖాస్తుల ప్రక్రియ నిలిచిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్య కారణంగా కొత్త డ్రైవింగ్ లైసెన్స్‌ల దరఖాస్తులతో పాటు ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియలోనూ జాప్యం ఎదురవుతోంది. ముఖ్యంగా ఆధార్ కార్డులోని పేరు, పుట్టిన తేదీ లేదా ఇతర వివరాలు రవాణాశాఖ రికార్డులతో సరిపోలని దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నవారు ముందుగా సమీప ఆర్టీఓ కార్యాలయాన్ని సంప్రదించి, తమ రికార్డుల్లో అవసరమైన సవరణలు చేయించుకోవాలని రవాణాశాఖ అధికారులు సూచిస్తున్నారు. వివరాలను సరిచూసుకున్న తర్వాతే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను కొనసాగించడం ద్వారా అనవసరమైన జాప్యాన్ని నివారించవచ్చని పేర్కొంటున్నారు. కావున డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునే వారు తమ ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు పత్రాల్లోని వివరాలను ముందుగానే పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు.

-భట్టు సంతోష్ తోళా నాయక్ జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం
GENERAL NEWS

అక్రమ ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై శివానందం

-ఇసుక టిప్పర్ పట్టివేత:




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10

చిన్నశంకరంపేట అక్రమంగా తరలిస్తున్న అక్రమ ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు. గవ్వలపల్లి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, మెదక్ రూరల్ మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన మెగావత్ రమేష్ కు చెందిన ఇసుక ట్రాక్టర్. టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు.. ఈ ఘటనపై ఎస్ఐ. శివానంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పండుగ బల్బుల ఏర్పాటులో నాణ్యత ఏది

-మధ్యాహ్నం ఏర్పాటు.. కొన్ని గంటల్లోనే అవుట్! గ్రామపంచాయతీ పనితీరుపై ప్రశ్నలు!



మంగపేట, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

పండుగ సందర్భంగా గ్రామాన్ని వెలుగులతో నింపాల్సిన గ్రామపంచాయతీ ఏర్పాట్లు ఎంతవరకు నాణ్యంగా ఉన్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈరోజు మధ్యాహ్నం ఏర్పాటు చేసిన బల్బులు కొన్ని గంటలు గడవకముందే పనిచేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. పండుగ కోసం హడావుడిగా ఏర్పాట్లు చేయడమే కాకుండా, వాటి నాణ్యతపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాధనంతో చేసే పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. బల్బులు ఏర్పాటు చేసిన కొద్దిసేపటికే అవి పనిచేయకపోతే, వాటి నాణ్యతను పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. పండుగ కోసం చేసిన ఏర్పాట్లు కనీసం కొన్ని రోజులైనా పనిచేయకూడదా? ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పుడు నాణ్యతను పట్టించుకోరా? సంబంధిత అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

-జాగ్రత్తలు పాటించాలి: ఎస్సై శ్రీకాంత్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 10

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శాంతియుత వాతావరణం లో దసరా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. మండపాల నిర్వహణలో నిబంధనలు పాటించాలని సూచించారు. మండపాల ఏర్పాటు అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం బాగుంటుందని తెలిపారు రాత్రి 10 గంటల తర్వాత డీజేలు పూర్తిగా నిషేధమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు ప్రశాంత వాతావరణంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు

వర్షాకాలంలోనూ ఎండల మంట!





ఎల్‌నినో ప్రభావంతో వర్షాలకు విరామం..

తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

నీటి లభ్యతపై ప్రజల్లో ఆందోళన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10:

వర్షాకాలం ముగిసినా ఎండాకాలం వచ్చినట్లుగా భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. సాధారణంగా వర్షాలు కురిసి వాతావరణం చల్లబడాల్సిన సమయంలో తెలంగాణలో ఎండల తీవ్రత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆకాశంలో మేఘాలు కనిపించకపోవడం, వర్షపు జల్లులు పలకరించకపోవడం, పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో అసలు ఇది వర్షాకాలమా? ఎండాకాలమా? అన్న సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గతంలో వర్షాలు విస్తారంగా కురిసిన సందర్భాలతో పోలిస్తే ఈసారి వాతావరణంలో కనిపిస్తున్న మార్పులు చర్చనీయాంశంగా మారాయి. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగాల్సిన నైరుతి రుతుపవనాల సీజన్ ముగియడంతో రాష్ట్రంలో వర్షాలకు తాత్కాలికంగా విరామం ఏర్పడింది. మరోవైపు, ఎల్‌నినో పరిస్థితులు బలపడుతున్న నేపథ్యంలో రానున్న నెలల్లో వర్షపాతం ఎలా ఉండబోతోందన్న ఆందోళన నెలకొంది.

ముందే ముగిసిన వానల సందడి.. మొదలైన పొడి వాతావరణం

తెలంగాణలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ సెప్టెంబర్ 30తో ముగిసింది. అయితే, సీజన్ ముగిసినంత మాత్రాన ఇక వర్షాలు కురవవని భావించడం సరికాదు. వాతావరణ వ్యవస్థలు అనుకూలిస్తే అక్టోబర్, నవంబర్ నెలల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి విస్తృతంగా వర్షాలు కురిపించే వ్యవస్థలు లేకపోవడం పొడి వాతావరణానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. భారత వాతావరణ శాఖ అక్టోబర్ 8న విడుదల చేసిన అంచనాల ప్రకారం అక్టోబర్ 14 వరకు తెలంగాణకు సంబంధించి ప్రత్యేక వాతావరణ హెచ్చరికలు లేవు. దీంతో తక్షణ రోజుల్లో విస్తృత వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే వర్షపాతం లోటు నమోదవడం, జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళనలు వ్యక్తమవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి.

ఎల్‌నినో ఏం చేస్తుంది?

ప్రస్తుతం వాతావరణ నిపుణుల చర్చల్లో ప్రధానంగా వినిపిస్తున్న పదం ఎల్‌నినో. పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే సహజ వాతావరణ పరిణామాన్ని ఎల్‌నినో అంటారు. ఈ మార్పు సముద్రం, వాతావరణం మధ్య జరిగే పరస్పర చర్యలను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో గాలుల దిశ, తేమ రవాణా, వర్షపాతం నమూనాల్లో మార్పులు సంభవించవచ్చు. భారతదేశంలో ఎల్‌నినో పరిస్థితులు సాధారణంగా నైరుతి రుతుపవనాల బలహీనతతో సంబంధం కలిగి ఉంటాయి. అయితే ప్రతి ఎల్‌నినో ఏడాదిలోనూ దేశమంతటా వర్షాలు ఒకే విధంగా తగ్గిపోవు. ఇతర సముద్ర, వాతావరణ పరిస్థితులు కూడా వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి.

భారత వాతావరణ శాఖ 2026 ఆగస్టులో వెల్లడించిన సమాచారం ప్రకారం, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సమయంలో ఎల్‌నినో పరిస్థితులు అభివృద్ధి చెందుతాయని అంచనా వేసింది. జూన్‌లో బలహీనంగా ఉన్న ఈ పరిస్థితులు జూలైలో మధ్యస్థ స్థాయికి బలపడ్డాయని పేర్కొంది. అక్టోబర్--డిసెంబర్ కాలంలో మరింత బలపడే అవకాశం ఉందని కూడా వెల్లడించింది. అయితే దాని ఖచ్చితమైన తీవ్రత, భారత వాతావరణంపై ప్రభావం సముద్రం--వాతావరణ పరిస్థితుల పరిణామంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతం తెలంగాణలో వర్షాలు తగ్గడానికి ఎల్‌నినో ఒక్కటే కారణమని చెప్పలేం. రుతుపవనాల ఉపసంహరణ, తేమతో కూడిన గాలుల లభ్యత, అల్పపీడనాలు వంటి స్థానిక, ప్రాంతీయ వాతావరణ అంశాలనూ పరిగణనలోకి తీసుకోవాలి.

అక్టోబర్‌లోనూ వర్షాల లోటు భయాలు

నైరుతి రుతుపవనాల కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రుతుపవనాల అనంతర కాలంపైనా ఆందోళనలు పెరుగుతున్నాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన అక్టోబర్--డిసెంబర్ 2026 కాలానికి సంబంధించిన అంచనాల్లో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అయితే దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలూ ఉన్నాయి. ఈ అంచనాలను తెలంగాణలోని ప్రతి జిల్లాకు వర్తించే ఖచ్చితమైన వర్ష సూచనగా భావించకూడదు. రాష్ట్రంలోని వర్షపాతం పరిస్థితులు స్థానిక వాతావరణ వ్యవస్థలు, బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు, గాలుల దిశ వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి.

వర్షాలు తగ్గినప్పుడు భూమిలోని తేమ వేగంగా తగ్గిపోవచ్చు. మేఘాలు తక్కువగా ఉండటం, పగటిపూట సూర్యరశ్మి నేరుగా నేలపై పడటం వంటి పరిస్థితులు పగటి ఉష్ణోగ్రతలను పెంచే అవకాశం ఉంది. అయితే వర్షాలు తగ్గడమే ఎండలు పెరగడానికి ఏకైక కారణం కాదు. గాలుల స్వభావం, వాతావరణంలోని తేమ, మేఘావరణం, స్థానిక భౌగోళిక పరిస్థితులు కూడా ఉష్ణోగ్రతలను నిర్ణయిస్తాయి. అందువల్ల ప్రస్తుత ఎండల తీవ్రతను అర్థం చేసుకోవాలంటే ఉష్ణోగ్రతల రోజువారీ గణాంకాలను సాధారణ సగటులతో పోల్చి చూడాల్సి ఉంటుంది.

వ్యవసాయంపై ప్రభావం.. రైతుల్లో ఆందోళన

వర్షాల విరామం వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే సాగులో ఉన్న పంటలకు అవసరమైన తేమ అందకపోతే మొక్కల ఎదుగుదల మందగించడం, పంటలు ఒత్తిడికి గురికావడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే రైతులు వాతావరణ పరిస్థితులను నిశితంగా గమనించాల్సిన అవసరం ఉంది. పంటల దశ, నేల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి పరిమాణం ఆధారంగా సాగునీటి వినియోగాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి. అవసరానికి మించి నీటిని వినియోగించకుండా, వ్యవసాయ శాఖ సూచనల మేరకు నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం ప్రయోజనకరం.

వర్షాలు తగ్గిన పరిస్థితుల్లో భూగర్భజలాలపై ఆధారపడటం పెరిగితే బోర్లు, బావుల్లో నీటి మట్టాలు తగ్గే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే భూగర్భజలాల వినియోగం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రం కావచ్చు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలను కాపాడుకోవడం, భూగర్భజలాల పునర్భరణకు చర్యలు చేపట్టడం దీర్ఘకాలికంగా ఎంతో అవసరం.

తాగునీటి లభ్యతపై ముందస్తు అప్రమత్తత అవసరం

వర్షాలు కురవని రోజులు పెరిగితే పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరాపైనా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో నీటి సమస్యలను ఎదుర్కొనే ప్రాంతాల్లో ఇప్పటి నుంచే నిల్వలు, సరఫరా వ్యవస్థలను సమీక్షించుకోవడం అవసరం. చెరువులు, జలాశయాల్లో ప్రస్తుతం ఎంత నీరు ఉంది? గత ఏడాదితో పోలిస్తే నిల్వలు ఎలా ఉన్నాయి? రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను తీర్చడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే అంశాలపై సంబంధిత శాఖలు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇళ్లలోనూ నీటిని పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకునే పద్ధతులను ప్రోత్సహించడం, వృథాను అరికట్టడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాలు కురిసినప్పుడు నీటిని భూమిలోకి ఇంకేలా చేసే ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నీటి కొరత ఏర్పడిన తర్వాత హడావుడిగా చర్యలు చేపట్టడం కంటే ముందస్తు ప్రణాళికే సమర్థవంతమైన పరిష్కారం.

ప్రజల ఆరోగ్యంపై ఎండల ప్రభావం

వర్షాకాలం ముగిసిన తర్వాత కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటే వృద్ధులు, చిన్నారులు, బయట పనిచేసే కార్మికులు, ట్రాఫిక్ సిబ్బంది, వీధి వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అధిక వేడి వల్ల శరీరంలో నీటి శాతం తగ్గడం, అలసట, తల తిరగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అందువల్ల ప్రజలు తగినంత నీరు తాగడం, వీలైనంత వరకు తీవ్రమైన ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. వృద్ధులు, చిన్నారులు, ఇతర ఆరోగ్య సమస్యలున్నవారు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ప్రజలు గమనించాలి.

వర్షాకాలం ముగిసిందంటే వర్షాలకు ముగింపు కాదు


ప్రస్తుత వాతావరణ పరిస్థితులను చూసి ఇక వర్షాలు రావని నిర్ణయించుకోవడం తొందరపాటు అవుతుంది. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు కూడా వాతావరణ మార్పులకు అనుగుణంగా వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. బంగాళాఖాతంలో అల్పపీడనాలు, ఇతర వాతావరణ వ్యవస్థలు ఏర్పడితే తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురవవచ్చు. అదే సమయంలో, దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందన్న అంచనాలను కూడా విస్మరించలేం. వాతావరణ శాఖ సూచనలు, జిల్లా వారీగా వెలువడే అంచనాలను అనుసరించి వ్యవసాయం, నీటి నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలి.

మొత్తంగా చూస్తే, తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్న ఎండల తీవ్రత కేవలం కాలాల మార్పు మాత్రమే కాదు; వర్షపాతం, ఉష్ణోగ్రతలు, నీటి వనరుల నిర్వహణ పరస్పరం ఎలా ముడిపడి ఉన్నాయో గుర్తుచేస్తున్న పరిణామం. ఎల్‌నినో ప్రభావం, వర్షాల లోటు, పొడి వాతావరణ పరిస్థితులపై శాస్త్రీయంగా పర్యవేక్షణ కొనసాగించాలి. రానున్న రోజుల్లో వర్షాలు కురుస్తాయా? ఎండలు మరింత పెరుగుతాయా? అన్నది తాజా వాతావరణ అంచనాలే స్పష్టం చేయగలవు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోపాటు, ప్రభుత్వ శాఖలు నీటి సంరక్షణ, వ్యవసాయ పరిరక్షణ, వేడి నుంచి ప్రజలను కాపాడే చర్యలకు ఇప్పటి నుంచే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

పీట్ల శివకుమార్ సీనియర్ జర్నలిస్టు

నేడుజిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కామారెడ్డి, అక్టోబర్ 10 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం 10 గంటలకు జి ఎస్ ఆర్ గార్డెన్ లో జరుగుతుందని నూతన కమిటీ అధ్యక్షులు సిరి గాద లక్ష్మి నరసయ్య తెలిపారు. ఇట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లాలో గల అన్ని మండలాలు గ్రామాల పద్మశాలి బాంధవులు ప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పేదోడి కడుపు నిండేదెలా..?



రూ. 6,000 స్థాయి నుంచి రూ. 8,000 నుంచి రూ. 9,000 వరకు చేరిందనే ఆందోళన ఇప్పుడు తీవ్ర చర్చకు వస్తోంది. బియ్యం రకం, నాణ్యత, ప్రాంతాన్ని బట్టి ధరలు మారుతున్నప్పటికీ, ఈ ధరల వ్యత్యాసం సామాన్య కుటుంబాల కొనుగోలు శక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నదే అసలు ప్రశ్న. ధరల పెరుగుదల మాట పక్కన పెడితే.. దాని భారాన్ని మోసేది ఎవరు? సంపన్నులా? మధ్యతరగతి కుటుంబాలా? లేక ప్రతిరోజూ పనికి వెళ్తేనే పొయ్యి వెలిగే పేదవాడా?

ధర పెరుగుదల లెక్క చిన్నదేనా.. పేదవాడికి మాత్రం కొండంత భారం!

ఆరు వేల రూపాయలతో కొనగలిగిన క్వింటాల్ బియ్యం ధర ఎనిమిది వేల రూపాయలకు చేరితే రూ. 2,000 అదనపు భారం. అదే తొమ్మిది వేల రూపాయలకు చేరితే రూ. 3,000 అదనపు భారం. అంటే వంద కిలోల బియ్యం కొనుగోలులోనే వేల రూపాయల తేడా కనిపిస్తోంది. ఇవి ఒకే రకం బియ్యానికి, ఒకే మార్కెట్‌లో వర్తించే ధరలని నిర్ధారించకుండా సాధారణీకరించలేం. అయినప్పటికీ, ఈ వ్యత్యాసం సూచిస్తున్న ఆర్థిక ఒత్తిడి గురించి చర్చించాల్సిన అవసరం ఉంది. నెలకు పది, పన్నెండు వేల రూపాయలు సంపాదించే కుటుంబాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఇంటి అద్దె ఒకవైపు.. పిల్లల పాఠశాల ఖర్చులు మరోవైపు.. కూరగాయలు, పప్పులు, వంట నూనె, విద్యుత్ బిల్లు, ప్రయాణ ఖర్చులు ఇంకోవైపు! కుటుంబంలో ఎవరికైనా జబ్బు చేస్తే మందుల కోసం డబ్బులు కావాలి. పండుగ వస్తే పిల్లలకు కొత్త బట్టలు కొనివ్వాలి. ఇన్ని అవసరాల మధ్య బియ్యం కొనుగోలుకే ఎక్కువ డబ్బు ఖర్చయితే మిగతా ఖర్చులు ఎలా భరించాలి? పేదవాడి సంపాదనలో ప్రతి రూపాయికీ ఒక అవసరం ఉంటుంది. అదనంగా ఖర్చయ్యే ప్రతి రూపాయికీ ఏదో ఒక అవసరాన్ని వాయిదా వేయాల్సి వస్తుంది. మరి వేల రూపాయల తేడా ఏర్పడితే ఆ కుటుంబం తన బడ్జెట్‌ను ఎలా సర్దుబాటు చేసుకోవాలి?

తల్లి ఆకలి దాచుకుంటే.. పిల్లల కడుపు నిండుతుందా?

ఇది కేవలం మార్కెట్‌లో ధరల గురించి చేసే చర్చ కాదు. ఒక ఇంట్లోని వంటగదిని, ఒక తల్లి ఆందోళనను, ఒక తండ్రి నిస్సహాయతను అర్థం చేసుకోవాల్సిన విషయం. ఉదయం పనికి వెళ్లిన తండ్రికి పని దొరికితేనే ఆ రోజు ఆదాయం వస్తుంది. తల్లి కూడా కూలి పనికి వెళ్లినా, ఇంటికి తిరిగి వచ్చాక కుటుంబ బాధ్యతలు ఆమెవే. సాయంత్రం ఇంటికి చేరుకున్నాక పిల్లలు ఆకలితో అన్నం అడుగుతారు. అప్పుడు తల్లిదండ్రులు తమ సంపాదనను, ఇంట్లో ఉన్న సరుకులను, మరుసటి రోజు అవసరాలను లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది. పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. పప్పులు, కూరగాయలు, పాలు, పండ్లు కూడా అవసరమే. కానీ బడ్జెట్ సరిపోకపోతే ఏం చేయాలి? ఏ ఖర్చును తగ్గించాలి? ఏ అవసరాన్ని వాయిదా వేయాలి? ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనే కుటుంబాల్లో ఆహార ఖర్చుల ఒత్తిడి కేవలం కడుపుకే పరిమితం కాదు. పిల్లల పోషణపై, కుటుంబ ఆరోగ్యంపై, చదువులపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. పేదవాడి కన్నీటికి కారణం ఒక్క బియ్యం ధర మాత్రమే కాకపోవచ్చు. కానీ పెరుగుతున్న ప్రతి ఖర్చు అతని బతుకు భారాన్ని మరింత పెంచుతుంది.

కూలీ పెరుగుతోందా? ఖర్చులే పరుగులు పెడుతున్నాయా?

నిత్యావసరాల ధరలు పెరిగినప్పుడల్లా ఒక ప్రశ్న ముందుకొస్తుంది. అదే స్థాయిలో సామాన్యుడి ఆదాయం కూడా పెరుగుతోందా? రోజువారీ కూలీపై ఆధారపడే వ్యక్తికి ప్రతిరోజూ పని దొరుకుతుందనే హామీ లేదు. వర్షం పడితే పని ఆగిపోవచ్చు. ఆరోగ్యం బాగోలేకపోతే ఇంట్లోనే ఉండాల్సి రావచ్చు. పని దొరికిన రోజున సంపాదించిన డబ్బుతో పని దొరకని రోజులను కూడా నెట్టుకురావాలి. ఇలాంటి కుటుంబానికి ధరల పెరుగుదల మరింత కఠినమైన సవాలు. నెలాఖరులో చేతిలో డబ్బు మిగలకపోవడం ఒక సమస్య అయితే, అప్పు చేసి నిత్యావసరాలు కొనాల్సి రావడం మరో సమస్య. అప్పు తీర్చడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి వస్తే కుటుంబ ఆర్థిక స్థితి మరింత బలహీనపడుతుంది. మధ్యతరగతి కుటుంబాలు కూడా ఈ ఒత్తిడికి అతీతం కావు. ఆదాయం కొంత స్థిరంగా ఉన్నా, పిల్లల చదువులు, ఇంటి అద్దె, వైద్యం, రవాణా ఖర్చుల మధ్య పొదుపు తగ్గిపోవచ్చు. అందుకే నిత్యావసరాల ధరలపై చర్చ అనేది ఒక్క పేద కుటుంబానికే సంబంధించినది కాదు. సమాజంలోని విస్తృత వర్గాల జీవన ప్రమాణాలకు సంబంధించిన అంశం.

రేషన్ బియ్యం భరోసా.. మిగతా అవసరాలకు పరిష్కారం ఏది?

ప్రభుత్వాలు పేదలకు అందించే రేషన్ బియ్యం పథకాలు ఎంతోమంది కుటుంబాలకు ఆహార భద్రత కల్పిస్తున్నాయి. అర్హులైన వారికి సకాలంలో బియ్యం అందడం వల్ల బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిమాణం కొంత తగ్గవచ్చు. ఈ భరోసా పేద కుటుంబాలకు కీలకం. అయితే బియ్యం అందుబాటులో ఉండటంతోనే కుటుంబంలోని అన్ని ఆహార అవసరాలు తీరిపోవు. పప్పులు, కూరగాయలు, వంట నూనె, పాలు వంటి వస్తువుల కొనుగోలు కోసం కూడా డబ్బు అవసరమే. రేషన్ ద్వారా లభించే ప్రయోజనాలు, కుటుంబ ఆదాయం, సభ్యుల సంఖ్యను బట్టి ఆర్థిక భారం మారుతుంది. అందువల్ల ఆహార భద్రతతోపాటు నిత్యావసరాల ధరలు, ఉపాధి అవకాశాలు, కూలీల ఆదాయం, మార్కెట్‌లో సరఫరా పరిస్థితులపై కూడా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. బియ్యం ధరలు పెరగడానికి ఉత్పత్తి వ్యయాలు, రవాణా ఖర్చులు, సరఫరా, డిమాండ్, బియ్యం రకం వంటి అనేక అంశాలు కారణమవుతాయి. ధరల పెరుగుదలకు ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవాలంటే మార్కెట్ సమాచారం, అధికారిక గణాంకాలను పరిశీలించాలి. అదే సమయంలో ధరల భారాన్ని తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి.

బియ్యం ధరలపై చర్చించేటప్పుడు రైతు ప్రయోజనాలను కూడా విస్మరించకూడదు. పంట పండించడానికి విత్తనాలు, ఎరువులు, కూలీలు, నీరు, విద్యుత్, యంత్రాల ఖర్చులు అవసరం. రైతుకు తన శ్రమకు తగిన ప్రతిఫలం రావాలి. అదే సమయంలో వినియోగదారుడు కూడా భరించగలిగే ధరకు బియ్యం కొనగలగాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం ఎంతో ముఖ్యం. రైతు నష్టపోకుండా, వినియోగదారుడిపై అనవసరమైన భారం పడకుండా సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం, నిల్వలను సక్రమంగా నిర్వహించడం, మార్కెట్ పోటీని పర్యవేక్షించడం అవసరం. ధరలు పెరిగాయని వ్యాపారులందరినీ తప్పుబట్టడం సరైంది కాదు. అలాగే ధరల సమస్యను పూర్తిగా మార్కెట్ వ్యవహారంగా వదిలేయడం కూడా ప్రజల ఆందోళనలకు పరిష్కారం కాదు. వాస్తవాలను పరిశీలించి, అవసరమైన చోట చర్యలు తీసుకోవడమే సరైన మార్గం. అభివృద్ధి అంటే పేదవాడి పళ్లెంలో అన్నం ఉండటమే! రాష్ట్రం అభివృద్ధి చెందాలి. పరిశ్రమలు రావాలి. పెట్టుబడులు పెరగాలి. రహదారులు, విద్య, వైద్యం మెరుగుపడాలి. ఇవన్నీ అవసరమే. కానీ అభివృద్ధి ఫలాలు సామాన్య కుటుంబాల జీవితాల్లోనూ కనిపించాలి. రోజంతా కష్టపడిన వ్యక్తి తన కుటుంబానికి అవసరమైన ఆహారాన్ని కొనగలగాలి. పిల్లలకు చదువు చెప్పించగలగాలి. అనారోగ్యం వస్తే వైద్యం చేయించగలగాలి. నెలవారీ ఖర్చులు పోగా కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోగలగాలి. రేపటి భోజనం గురించి భయపడకుండా జీవించగలగాలి. ఇవన్నీ సాధ్యమైనప్పుడే ఆర్థిక అభివృద్ధి సాధారణ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చినట్లు అవుతుంది. పాలకులు ఏ పార్టీకి చెందినవారైనా ప్రజల జీవన వ్యయంపై దృష్టి పెట్టాలి. ధరల పెరుగుదలపై ప్రజలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలి. పేద కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలితాలను సమీక్షించాలి. అవసరమైన చోట మరింత మెరుగైన విధానాలను అమలు చేయాలి.

చివరగా.. పేదవాడి ప్రశ్న ఒక్కటే!

క్వింటాల్ బియ్యం ధర ఆరు వేల రూపాయల స్థాయి నుంచి ఎనిమిది వేల నుంచి తొమ్మిది వేల రూపాయల వరకు చేరిందనే పరిస్థితి నిజంగా ఏ మార్కెట్‌లో ఉందో పరిశీలించాలి. ఆ ధరల వ్యత్యాసానికి కారణాలేమిటో తెలుసుకోవాలి. కానీ అంతకంటే ముఖ్యంగా, నిత్యావసరాల ఖర్చులు పెరిగినప్పుడు తక్కువ ఆదాయంతో కుటుంబాన్ని నడిపించే వ్యక్తికి అండగా నిలిచే మార్గాలేమిటో ఆలోచించాలి. పేదవాడు అడుగుతున్నది విలాసవంతమైన జీవితం కాదు. తన శ్రమకు తగిన ఆదాయం, కుటుంబానికి సరిపడా ఆహారం, పిల్లలకు మంచి భవిష్యత్తు, అనారోగ్యం వచ్చినప్పుడు వైద్యం, అప్పుల భారం లేకుండా గౌరవంగా బతికే అవకాశం. బియ్యం గింజ ధర పెరిగిన ప్రతిసారీ పేదవాడి కడుపులో ఆకలి పెరగకూడదు. సంపాదన పెరగని కుటుంబానికి ఖర్చుల భారం శిక్షగా మారకూడదు. ఎందుకంటే అన్నం అనేది కేవలం ఒక వస్తువు కాదు.. ప్రతి కుటుంబం జీవించడానికి అవసరమైన కనీస ఆధారం. పేదవాడి పళ్లెంలో అన్నం ఉన్నప్పుడే సంక్షేమానికి అర్థం. అతని ముఖంలో చిరునవ్వు ఉన్నప్పుడే అభివృద్ధికి సార్థకత. అతని కుటుంబం గౌరవంగా బతకగలిగినప్పుడే పాలనకు నిజమైన విజయం!

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో

-"లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం" అభినందనీయం
-మంత్రి అడ్లూరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో సీఈసీ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ పదవి నుండి తొలగించాలని నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి గారికి లక్ష పోస్టు కార్డులను పంపించే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న జ్ఞానేష్ కుమార్ గారిని తక్షణమే ఆ పదవి నుండి తొలగించాలని రాజ్యాంగశే పౌరులకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని బిజెపి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీందర్‌రావు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మన్సూర్ అలీ ముజీబ్ భాయి కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ జిల్లా కార్యదర్శి భూషణం మండల కార్యదర్శి రవి ఉష కోళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ భరోసా

-కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం అందించిన నాచీ రెడ్డి



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

కడ్తాల మండల కేంద్రానికి చెందిన బోనగిరి శరణప్ప అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు ఉదయం హైదరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కడ్తాల్ కేంద్రంలో శరణప్ప భౌతికకాయానికి నివాళులర్పించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు.మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామని, సమాజ శ్రేయస్సే తమ ధ్యేయమని, మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ వెంట కోసిక యాదయ్య,రఘు, భిక్షపతి,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మండల యాదవ సంఘ అధ్యక్షుడు ఓరుపుల రాములుకు ఘన సన్మానం



ఇల్లంతకుంట అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

సోమారం పేట, అనంతగిరి గ్రామ యాదవ సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ గోపాల మండల యాదవ సంఘ అధ్యక్షులు ఓరుపుల రాములును మరియు కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గ్రామాల్లో యాదవుల సమస్యలపై పోరాడుతామని, అన్ని గ్రామాల యాదవ బంధువులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాలరాజు, సెక్రటరీ అజయ్, కోశాధికారి రాజశేఖర్, సోమారం పేట అధ్యక్షులు పలమారు కుంటయ్య, అనంతగిరి సర్పంచ్ అరుకలా నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

జగిత్యాల, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా మల్యాల మండల్ ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి అంజనారెడ్డి కమిషనర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణలతో కమిషనర్ కు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొండగట్టు దేవస్థాన అభివృద్ధికి అవసరమైన పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి రూ. 35.19 కోట్ల నిధులతో 96 గదుల ధర్మసత్రం దీక్ష విరమణ మండపం నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. నవంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ స్వామి వారి చందనోత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి హరిహరనాథ్ పర్యవేక్షకులు సునీల్ కుమార్ ప్రధాన అర్చకులు డాక్టర్ జితేంద్ర ప్రసాద్ చిరంజీవి స్వామి మారుతి ప్రసాద్ స్థానాచార్యులు కపిందర్ ఆలయ పరిశీలకులు అశోక్ దేవస్థాన అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని 46 వ వార్డులో 10 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ గేరిగంటి లక్ష్మీనారాయణ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ కౌన్సిలర్లు అన్వార్, షేరు, సత్యం, సిద్దిక్, అంజాద్, యూనుస్, చిట్టిబాబు, గంగాధర్, లోలం శ్రీనివాస్, లక్ష్మణ్, మన్సూర్, గేరిగంటి స్వప్న, పిట్ల వేణు, ఏజాజ్, గూడెం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, రాజగౌడ్, భూమని బాలరాజు, అనుమాల రాము కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, కన్నయ్య, నరేందర్ రెడ్డి, గౌనె శ్రీనివాస్, ముబషీర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మవంచన రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ వేణు ప్రసాద్



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్లో గత వారం రోజులు నుండి బిఆర్ఎస్ పార్టీ కిసాన్ నగర్ డివిజన్లో హడావిడి చేస్తున్నారు ఎందుకంటే వాళ్ళ పాత కార్యకర్తల అ ఆ పార్టీలో ఉన్న వారిని వాళ్ల పార్టీకే కొత్తగా ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ మరియు మాజీ కార్పొరేటర్ చెప్పుకొస్తున్నారని 29వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ సోమిరెడ్డి వేణు ప్రసాద్ కరీంనగర్లో విమర్శించారు గతంలో జమ్మిగద్దె వద్ద పింక్ కలర్ రంగులు వేసి కార్యక్రమాలు చేసిన వారు మీరు మమ్మల్ని అనడం సరికాదు ఇప్పుడు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారముతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన హరి శంకర్ కు మాట్లాడే అర్హత లేదన్నారు మీ పార్టీలోకి కొత్తగా ఎవరు కూడా చేయలేదని నిరూపించడానికి మా దగ్గర ఆధారాలు ఉన్నాయి మీరు గాంధీ చౌరస్తాకు వస్తారా, గీత భవన్ చౌరస్తాకు వస్తారా బస్టాండ్ దగ్గరకు వస్తారా ఎక్కడికైనా రావడానికి సిద్ధం అని సోమిరెడ్డి వేణు ప్రసాద్ హెచ్చరించారు.

నారాయణగిరిలో బెల్ట్ షాపులు మూసివేయాలి: ఎమ్మార్పీఎస్



ధర్మసాగర్, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

నారాయణగిరి గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ సర్పంచ్ పుట్ట రేణుకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల అధ్యక్షుడు సింగారపు పవన్ మాదిగ మాట్లాడుతూ, మద్యపానం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కోసం బెల్ట్ షాపులను మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వక్కల అక్షిత్ మాదిగ, సింగరపు దిలీప్ మాదిగ, వక్కల రుసన్ మాదిగ, నక్క ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఫ్యాక్స్ చైర్మన్ వేషాల వెంకటి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్న పేదవారికి శనివారం రోజున ఫ్యాక్స్ చైర్మన్ వేషాల వెంకటి వారి ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన పది మంది లబ్ధిదారులకు 10 సీఎంఆర్ఎఫ్ సుమారు 4,50,000 (నాలుగు లక్షల యాభై వేలు) విలువచేసే చెక్కులను అందించారు

కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రగతి ప్రస్థానం..

స్వర్ణయుగాన్ని ఆకాంక్షిస్తున్న పల్లె సీమలు..!



తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ భద్రాచలం

తెలంగాణ రాజకీయ రంగస్థలంపై ఇప్పుడు వినిపిస్తున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన స్వరం కేసీఆర్ – కేటీఆర్ నాయకత్వంలో సాగిన పరిపాలనా కాలాన్ని తిరిగి ఆకాంక్షించడమే. సాగునీటి సౌకర్యాలు, నిరంతర విద్యుత్ సరఫరా, పసిడి పంటలతో కళకళలాడిన పల్లె సీమలు నేడు ఎదుర్కొంటున్న పరిస్థితులను చూసి ప్రజలు గత ప్రగతిని తీవ్రంగా గుర్తుచేసుకుంటున్నారు. కేసీఆర్ ఉద్యమ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చి ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసిన దూరదృష్టి కలిగిన నేత అయితే, కేటీఆర్ ఆ ప్రగతికి ఆధునిక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక వేగం జోడించిన యువ నాయకుడు. ఈ ఇద్దరి సమర్థవంతమైన నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు సాగిన సంక్షేమ పాలన ప్రజల జీవితాల్లో తెచ్చిన వెలుగులు నేడు వారి మనస్సులలో చెక్కుచెదరని నమ్మకాన్ని నిలబెట్టాయి. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు నిండాలన్నా, రైతుల ముఖాల్లో నవ్వులు చూడాలన్నా, యువతకు అవకాశాలు పెరగాలన్నా కేసీఆర్ – కేటీఆర్ నాయకత్వమే సరికొత్త ప్రగతికి మార్గం అనే ఆకాంక్ష ప్రజా వర్గాల్లో వ్యక్తమవుతోంది. వ్యవసాయ రంగానికి లభించిన ప్రాధాన్యతే ఈ అపారమైన ప్రజాదరణకు ప్రధాన కారణం. కాళేశ్వరం వంటి బహుళార్ధసాధక ఇంజనీరింగ్ అద్భుతాన్ని ఆవిష్కరించి చుక్క నీరు లేక ఎండిపోయిన ప్రాంతాలకు సహితం మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ద్వారా జలకళ తీసుకువచ్చారు. మిషన్ కాకతీయ రూపంలో వేల సంవత్సరాల నాటి కాకతీయుల గొలుసుకట్టు చెరువులకు పునరుజ్జీవం పోసి భూగర్భ జలమట్టాన్ని అనూహ్యంగా పెంచారు. రైతులకు కాలంతో పనిలేకుండా 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించడం, రైతుబంధు పథకం కింద నేరుగా బ్యాంక్ ఖాతాల్లోనే పెట్టుబడి సాయం జమ చేయడం, ఏ కారణంతోనైనా రైతు మరణిస్తే ఆ కుటుంబం వీధిపాలవ్వకుండా వారం రోజుల్లోనే ఐదు లక్షల రూపాయల సహాయం అందించే రైతుబీమా విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. గతంలో నీటి ఎద్దడితో, విత్తనాల కొరతతో అల్లాడిన భూములు సైతం కోటి ఎకరాల సస్యశ్యామల క్షేత్రాలుగా మారిన తీరును గ్రామీణ ప్రజలు నేటికీ కళ్లముందు చూస్తున్నారు. కాలం మారింది కానీ ఆ అనుభవాలు ఇచ్చిన భరోసా మారలేదు. గ్రామీణ తాగునీటి వ్యవస్థలో మిషన్ భగీరథ సాధించిన విజయం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఫ్లోరైడ్ రహిత తెలంగాణ సమాజాన్ని నిర్మించాలనే ఆశయంతో ప్రతి ఇంటి ముంగిటికీ నల్లా ద్వారా రక్షిత మంచినీటిని అందించిన తీరు మహిళా లోకానికి ఆత్మగౌరవాన్ని ఇచ్చింది. ఆడబిడ్డ పెళ్లికి భారం కాకూడదని తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు, పేద గర్భిణీలకు అండగా నిలిచిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ లాంటి సంక్షేమ వ్యూహాలు అణగారిన వర్గాల్లో ఆప్యాయతను పెంచాయి. ఆసరా పింఛన్ల ద్వారా వృద్ధులకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, దివ్యాంగులకు, ఏకాకి మహిళలకు జీవన భద్రత కల్పించడం ద్వారా ప్రభుత్వం తల్లిలా ఆదుకుంటుందనే బలమైన నమ్మకం ఏర్పడింది. సామాజిక భద్రతకు పీఠముడి వేసిన ఈ ఆలోచనా సరళి ఇతర రాష్ట్రాలకు సహితం మార్గదర్శకంగా నిలిచింది. పరిశ్రమలు, సమాచార సాంకేతిక రంగాలలో తెలంగాణను విశ్వవ్యాప్తం చేయడంలో కేటీఆర్ నిర్వహించిన పాత్ర అత్యంత ప్రశంసనీయం. టి-ఐడియా, టి-హైడ్ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలందుకున్న టి-పాస్ చట్టం ద్వారా పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో విధానంలో విప్లవాత్మక వేగంతో అనుమతులు మంజూరు చేశారు. ఫార్మా సిటీ, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాలు మరియు ప్రపంచ ప్రసిద్ధ బహుళజాతి సంస్థల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రాలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు సహితం ఐటీ టవర్లను విస్తరించి గ్రామీణ ప్రాంత విద్యావంతులకు ఉపాధి కల్పించారు. సిరిసిల్ల వంటి ప్రాంతాలలో చేనేత, వస్త్ర పరిశ్రమకు కొత్త వెలుగులు నింపిన తీరు కేటీఆర్ ప్రణాళికాబద్ధమైన కార్యాచరణకు నిదర్శనం. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా నూతన జిల్లాల ఏర్పాటు వికేంద్రీకరణను ప్రజల గడప ముందుకు తీసుకెళ్లింది. కేవలం 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా, నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, మున్సిపాలిటీలు మరియు తండాలను పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజనుల పాలనను గిరిజనుల చేతికే అందించారు. సమగ్ర సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల నిర్మాణం ద్వారా పాలనలో వేగం నెలకొల్పారు. విద్యా రంగంలో గురుకుల పాఠశాలల స్థాపన విప్లవాత్మకమైనది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో వసతి భోజనంతో కూడిన నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేశారు. విదేశీ విద్యానిధి ద్వారా పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేలా ఆర్థిక సహాయం అందజేశారు. ఆరోగ్య రంగంలో గాంధీ, ఉస్మానియా తరహాలో హైదరాబాద్ నైరుతి, ఆగ్నేయ, ఈశాన్య ప్రాంతాలలో నాలుగు వైపులా టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టడం, ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు వైద్య విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. బస్తీ దవాఖానాల రూపంలో పట్టణ పేదలకు ఇంటి సమీపంలోనే ప్రాథమిక వైద్యాన్ని అందించిన విధానం ప్రశంసలు అందుకుంది. మూలాల నుంచి వ్యవస్థలను బాగు చేస్తూ కేసీఆర్ – కేటీఆర్ నాయకత్వం చేపట్టిన ఈ బహుముఖ ప్రజ్ఞాపాటవాలు ప్రజల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించి పెట్టాయి. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో కేసీఆర్ గారి అనుభవం, కేటీఆర్ గారి నూతన వినూత్న ఆలోచనలు ఒక బలమైన శక్తులుగా పనిచేశాయి. ప్రతి జిల్లాలో మౌలిక వసతుల కల్పన, వికేంద్రీకరణ ద్వారా పరిపాలనను ప్రజలకు దగ్గర చేయడం, హైదరాబాదును అంతర్జాతీయ స్థాయి ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడం వంటి చర్యలు తెలంగాణ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేశాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సమగ్రంగా పుంజుకోవడానికి నాటి ప్రభుత్వం వేసిన పునాదులే నేటికీ బలమైన ఆధారంగా నిలుస్తున్నాయి. ప్రజలకు కావలసింది కేవలం మాటలు కాదని, అమలు చేసి చూపించే పరిపాలనా సమర్థత అని మళ్లీ మళ్లీ రుజువవు తోంది. కేసీఆర్ – కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన సంక్షేమ, పారిశ్రామిక అభివృద్ధి ప్రయాణమే భవిష్యత్తు తరాలకు కూడా నిజమైన ప్రగతి మార్గదర్శకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




సిరిసిల్లలో శ్రీ అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన సొసైటీ నిర్వాహకులు

కాలనీ వాసుల సమైక్యతకు అద్దంపట్టిన వైభవ వేడుకలు

అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):

సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్‌లో శ్రీ అభయాం జనేయ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగాయి. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, ఆచార వ్యవహా రాలకు ప్రతిరూపంగా నిలిచే ఈ పూల పండుగను కాలనీ మహిళలు, చిన్నారులు, కాలనీవాసులందరూ కలిసికట్టుగా జరుపుకుని మహోన్నత ఐకమత్యాన్ని చాటుకున్నారు. కాలనీ ప్రాంగణమంతా రంగురంగు ల ప్రకృతి పూల గుత్తులతో, మహిళల ఆటపాటల కోలాహలంతో పండుగ శోభ సంతరించుకుని కొత్త కాంతులను లీనింది. ఈ సందడి వాతావరణంలో మహిళలంతా సాంప్రదాయ దుస్తులు ధరించి, తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ వలయాకారంలో చేరి, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు.



సిరిసిల్ల ప్రాంతం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంట లతో, పశు సంపదతో తులతూగాలని గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. మానవాళికి ఎలాంటి ప్రకృతి విపత్తులు రాకుండా కాపాడాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను పునరుజ్జీవింపజేస్తూ, కాలనీవాసు లందరినీ ఒకే వేదికపైకి తెచ్చి ఈ వేడుకలను అత్యంత అద్భుతంగా, శోభాయమానంగా నిర్వహి ంచిన శ్రీ అభయాంజనేయ సొసైటీ నిర్వాహకులపై సర్వత్రా ప్రశంసల జల్లు కురిసింది. సొసైటీ సభ్యులు చూపుతున్న సామాజిక స్పృహ, సమాజ శ్రేయస్సు పట్ల వారికున్న అంకితభావం, కార్యక్రమాల నిర్వ హణలో చూపిస్తున్న సమర్థత అభినందనీయమని కాలనీ ప్రముఖులు, ప్రజలు వేనోళ్ల కొనియాడారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావాన్ని, సమైక్యతను పెంపొందిస్తాయని, మిగతా కాలనీలకు శ్రీ అభయాంజనేయ సొసైటీ మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. ఈ పూర్ణోత్సవ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ సొసైటీ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ప్రతినిధులు కోడం సతీష్, తిరుపతి రెడ్డి, దేవేందర్ గౌడ్, చేరాల ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, రత్నాకర్, లచ్చయ్యలతో పాటు కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మహోజ్వలంగా విజయవంతం చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఓదెలలో విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ భగ్గు!

-కరెంట్ కోతలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ..
విద్యుత్ అధికారులకు వినతిపత్రం

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 10

ఓదెల: మండుతున్న ఎండలు.. అప్రకటిత విద్యుత్ కోతలు.. ప్రజల ఇబ్బందులు! ఓదెల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ శనివారం ఓదెల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డెక్కారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. విద్యుత్ కోతల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక అవస్థలు పడుతున్నారని కరెంటు సకాలంలో అందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి అంతేకాకుండా ప్రజలను ఇబ్బందికి గురిచేస్తూ ఉన్నారని పేర్కొన్నారు బీఆర్ఎస్ నాయకులు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, తరచూ విద్యుత్ నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాల్సిన అధికారులు సమస్యలపై తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనతో ఓదెలలో విద్యుత్ సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు సమస్యను త్వర గా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రా మ శాఖ అధ్యక్షులు పోలోజు ఈ కార్యక్రమంలో రమేష్ బోడకుంటి నరేష్ చింతం వెంకటస్వామి తీర్థాల కుమార స్వామి బోయ సదానందం గడ్డం శ్యామ్ చింత మొగిలి సూత్రాల శ్రావణ్ కుమార్ రా చర్ల కుమార్ తోపాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





గరీబ్‌పేట గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సుజాతనగర్ మండల పరిధిలోని గరీబ్‌పేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున 04:00 గంటల నుంచి 07:00 గంటల వరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 68 ద్విచక్ర వాహనాలు, 19 త్రిచక్ర వాహనాలను గుర్తించి, మొత్తం 87 వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా 30 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ, గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు తగిన పర్యవేక్షణ వహించాలని కోరారు. కోడిపందాలు, పేకాట, జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ఓటీపీ, యూపీఐ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనవెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఇటీవల నమోదైన కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పునరావృతంగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని, గ్రామంలో మతసామరస్యాన్ని కాపాడాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సిఐలు యాసీన్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సుమారు 120 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి :
మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్







కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండలం విద్యుత్ సరఫరా సక్రమంగా లేక కోతలు విధించడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో రైతులు వెలిజర్ల బాలరాజ్, గొల్లపల్లి పాండుగౌడ్, పలువురు చెందిన ఎండిపోయిన వరి పంటలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడగా విద్యుత్ సక్రమంగా అందక పెట్టుబడులు పెట్టినా పంటలు ఎండిపోయాయని, మూడు ఎకరాల వరకు నష్టపోయామని రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన సింగరేణి బొగ్గును అమ్ముకుంటూ నాణ్యత లోపించిన బొగ్గుతో విద్యుత్ తయారు చేయడంతో తరచూ లో ఓల్టేజి సమస్యలు ఎదురవు తున్నాయని అన్నారు. దీంతో బోరు మోటార్లు సైతం చెడిపోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కనీసం 6 గంటలు కూడా సక్రమంగా విద్యుత్ అందించకపోవడం దుర్మార్గం అన్నారు. పంటలు చివరి దశలో ఉన్నందున నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని, విద్యుత్ సమస్యతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. లక్ష చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొప్పిడి గోపాల్, ఉప సర్పంచ్ బందరి యాదయ్య, మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, మాజీ జడ్పిటిసి సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ వైసీపీ ఆనంద్, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు వీరయ్య, మాజీ ఎంపిటిసిలు యాదయ్య, రంగయ్య, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, వార్డు సభ్యులు రవికుమార్, నాయకులు బండ లింగం, బీరప్ప, బిక్షపతి, రామకృష్ణ, పాండు, జమీర్, పవన్ కుమార్, రామచంద్రయ్య గౌడ్, రమేష్, యాదయ్య, నరసింహా, సాయికుమార్, రమేష్ గౌడ్, వెంకటేష్, శ్రావణ్,తదితరులున్నారు..

వికలాంగుడికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల పంపిణీ

-సానిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ శివ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10

సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సహకారంతో మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన యేసయ్యకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు.కొన్ని సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్‌కు గురై చేతులు, కాళ్లు కోల్పోయిన యేసయ్య జీవనోపాధి, రోజువారీ అవసరాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సహాయం కోసం సానీక్ష ఫౌండేషన్‌ను ఆశ్రయించగా, స్పందించిన ఫౌండేషన్ ఆయనకు రూ. 2,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సహకారంతో బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది.హైదరాబాద్ నుంచి విచ్చేసిన ఇక్షణ ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ, ఫౌండేషన్ సభ్యులు సాయి పాల్గొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులోనూ దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు



వింధ్య వ్యాలీ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 10

జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్య వ్యాలీ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గానిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి సంప్రదాయ దుస్తుల ధరించి తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు పూల వైభవానికి ప్రతీక అయినా బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. బతుకమ్మలను అందంగా పేర్చి వాటి చుట్టూ సంస్కృతి, సంప్రదాయాల బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను పాఠశాల చైర్ పర్సన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి పూల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ పండగ సంబరాలు

-తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
-తొమ్మిది రోజుల పాటు సాగే పూల పండగ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఆడబిడ్డలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో వాడవాడలా సందడి చేశారు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్లు పాలకవర్గంతో కలిసి ప్రధాన కూడళ్ల తోపాటు చెరువుల ఘట్ల వద్ద విద్యుత్ అలంకరించి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులచే బతుకమ్మ ఆడే స్థలాలను సుందరంగా తీర్చిదిద్దారు బతుకమ్మకు కీలకమైన తంగేడు, గునుగు, చామంతి, బంతి పూలతో ఆడపడుచులు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆట పాటలతో పండగ జరుపుకున్నారు

ఎంగిలిపూల బతుకమ్మ అంటే?

పితృ అమావాస్య (పెతరమావాస్య) రోజున పెద్దలను తలచుకుంటూ బతుకమ్మ వేడుకలు ప్రారంభిస్తారు. భోజనం చేసిన తర్వాత గౌరమ్మను చేసి పూజిస్తారు కాబట్టి దీన్ని ఎంగిలిపూల బతుకమ్మ అంటారు.తొమ్మిది రోజుల పాటు వివిధ పూలతో బతుకమ్మలను పేర్చి చివరి రోజు సద్దుల బతుకమ్మతో వేడుకలను ముగిస్తారు.

దీప్తి పురస్కారానికి ఎంపికైన రిషిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 10





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి పర్సకుర్మ రిషిక,ప్రదీప్తి ఫౌండేషన్ వారు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి అందించే ప్రతిభా దీప్తి పురస్కారం 2026కు సాహిత్య రంగంలో రిషిక ఎంపికయినట్టు చైర్మన్ గెంట్యాల భూమేష్ తెలిపారు పాఠశాల స్థాయిలోనే అందమైన ఆటవెలది పద్యాలతో రాసిన కృషి శతకమే నేడు ఈ పురస్కారానికి ఎంపిక కావడానికి కారణమని, ఆమెను అలా తీర్చిదిద్దిన తెలుగు ఉపాధ్యాయులు కాల్వ రాజయ్య, నరేందర్ లను,రిషికను ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం అభినందించారు నేడు సిరిసిల్లలో పురస్కారం అందుకోబోతున్న రిషికకు పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందనలు తెలిపారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ముష్టిబండ దళిత ఇనాం భూములకు న్యాయం చేయాలి

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బాధితుల వినతి



తెలంగాణ పత్రిక -- దమ్మపేట, అక్టోబరు 10

దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలో దళితులకు కేటాయించిన ఇనాం భూములు ఆక్రమణకు గురయ్యాయని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సుమారు 30 మంది దళిత బాధితులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. నిజాం ప్రభుత్వ హయాంలో భూములు లేని దళితులకు వెట్టిచాకిరీకి ప్రతిఫలంగా ముష్టిబండ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 114/3/8, 114/2, 114/2/1, 114/1లో సుమారు 80 ఎకరాల భూమిని కేటాయించినట్లు బాధితులు తెలిపారు. అయితే, ప్రస్తుతం ఆ భూములు ఆక్రమణకు గురయ్యాయని, తమకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ నెల 10వ తేదీన అశ్వారావుపేటకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బాధితులు కలిసి తమ సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని పరిశీలించిన మంత్రి, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని దళితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కొలికపోగు కాంతరాజు, దాంట్ల మహేష్, కొలికపోగు జగపతిరావు, బొబ్బిలి జగన్నాథం, దాంట్ల మధు, కొలికిపోగు ధర్మరాజు తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట మండలంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



ఇల్లంతకుంట, అక్టోబర్ 10 - తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది, చౌరస్తాలో ఒకచోట పెట్టి బతుకమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆటలాడారు. కొందరు మహిళలు ఒకే రకమైన చీరలు కట్టి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. అనంతరం బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేశారు. గ్రామ సర్పంచ్ ఎం. రాజు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఏడుపాయల గోకుల్ షెడ్







పాపన్నపేట, అక్టోబర్ 10:(తెలంగాణ పత్రిక)

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత ఆలయంలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు గోకుల్ షెడ్ లోని అమ్మవారి ఉత్సవ మండపాన్ని అందంగా ముస్తాబు చేశారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభానికి ముందు ఉదయాన్నే అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయిబాబా, నరేష్, మహేష్, యాదగిరి, దీపక్ రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో రికార్డు విద్యుత్ డిమాండ్

-రికార్డు డిమాండ్ కు దీటుగా విద్యుత్ సరఫరా

-జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 అక్టోబర్

విద్యుత్ డిమాండ్ పైపైకి , వెళ్తున్నట్లు ఏమెదక్ జిల్లా లో రికార్డు విద్యుత్ డిమాండ్ రికార్డు డిమాండ్ కు దీటుగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ అంతరాయంపై వివిధ పత్రికల్లో వస్తున్న వరుస కథనాలపై ఆయన స్పందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు వాతావరణ మార్పులు ,ఎల్ ని నో ప్రభావం ,పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో రాష్ట్ర వ్యాప్తముగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యములో మెదక్ జిల్లాలోను విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని . గత సంవత్సరము ఆక్టోబరు నెలలో 282వీఐ డిమాండ్ నమోదు కాగా ,ఈ సంవత్సరము ఆక్టోబరు నెలలో 567వీఐ డిమాండ్ నమోదు అయినది అనగా రెండింతల డిమాండ్ పెరిగిందన్నారు .గత ఎండాకాలం మార్చ్ నెల డిమాండ్ 506వీఐ డిమాండ్ దాటి రికార్డు సృష్టించిందని వివరించారు. .విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతూనే ఉందని వ్యవసాయము ,గృహ అవసరాల నుంచి విద్యుత్ డిమాండ్ పెరిగినప్పటికీ ,ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను బలోపేతము చేయడంతో రికార్డు డిమాండ్ ను మెదక్ జిల్లా విద్యుత్ శాఖ సమర్థవంతముగా ఎదుర్కొంటుందని వివరించారు. విద్యుత్ కోతలు ,సరఫరా అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నారు .సబ్ స్టేషన్ ల వద్ద వోల్టేజీని మెరుగు పరచడానికి హైద్రాబాదు నుండి 17 2MVAR కెపాసిటర్ బ్యాంకులను యుద్ధ ప్రాతిపదికన తరలించి సబ్ స్టేషన్ ల వద్ద బిగించి వోల్టేజి ని మెరుగుపరిచామన్నారు. రామాయంపేట ,దొంగల్ ధర్మారం మరియు కుచాన్ పల్లి సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్సఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచి ఓవర్ లోడ్ సమస్యను అధిగమించామని . అవసరమైన చోట అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.జిల్లా వ్యాప్తంగా గృహ విద్యుత్ వినియోగదారులతోపాటు వ్యవసాయ సంబంధిత విద్యుత్తును నాణ్యంగా అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఈ విషయంలో తమ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మెదక్ విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ తెలిపారు . అలాగే పొట్ట దశలో ఉన్న వరి పంటతోపాటు ఇతర పంటలు ఎండిపోకుండా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ఈ విషయంలో అన్నదాతలు ఏమాత్రం ఆందోళన చెందవద్దని నారాయణ నాయక్ స్పష్టం చేశారు.

హనుమాస్పల్లి శ్రీ రామేశ్వర వీరాంజనేయ స్వామి క్షేత్రంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

-ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు

-భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, భక్తులు





కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండల పరిధిలోని హనుమాస్పల్లి గ్రామపంచాయతీ లో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తి వాతావరణం సంతరించుకుంది. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఇక్కడ ప్రతి నెల రెండవ శనివారం నిర్వహించే స్వామివారి ప్రత్యేక రథం ఈరోజు స్థానిక సర్పంచ్ శీను నాయక్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.సర్పంచ్ శీను నాయక్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ ఆధ్యాత్మిక వేడుకకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ,రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్రపు కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కు సర్పంచ్, ఆలయ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలునిర్వహించారు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహ రథం సేవలో పాల్గొని, మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణ మంతా భక్తుల జయజయధ్వానాలు,ఆంజనేయ నామ స్మరణలతో మారుమోగింది.

ఆధ్యాత్మికతతోనే గ్రామాల్లో ప్రశాంతత, ఐక్యత

అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ హన్మాస్పల్లి గ్రామంలో ప్రతి నెల నియమబద్ధంగా, ఇంతటి నిష్ఠతో ఆంజనేయ స్వామి రథం కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరం. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకోవడం వల్ల ప్రజలందరికీ శుభం కలుగుతుంది. ఈ వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయి" అని కొనియాడారు.ఆంజనేయ స్వామివారి కృపతో కడ్తాల్ మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. తన ఆధ్వర్యంలోని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తు హనుమస్పల్లి గ్రామంలో జరిగే ఎలాంటి సామాజిక, ఆధ్యాత్మికకార్యక్రమాలకైనా తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీలా లక్ష్మారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచులు నరసింహ గౌడ్ మహేష్ కల్వకుర్తి కౌన్సిలర్ రాము నాయక్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి పోతుగంటి శంకర్ చందు నాయక్ తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్ ఉప సర్పంచ్ మహేష్ యాదవ్ వాటి సభ్యులు ప్రశాంత్ దేవుల జగన్ గౌడ్ పద్మరాజు గౌడ్ రేణుక శివ నాయక్ నాయకులు శాంతి కిషన్ కృష్ణయ్య శ్రీరాములు నరసింహ గౌడ్ మహేష్ రామకృష్ణ వెంకటేష్ జగన్ నాయకులు ప్రజాప్రతినిధులు ఆలయ నిర్వాహకులు, పాల్గొన్నారు

గ్రామాల్లో కొత్త ట్రెండ్.. దుర్గాదేవిమాతకు ఆగమనంతో ప్రత్యేక పూజలు







ముధోల్: 10అక్టోబర్(తెలంగాణ పత్రిక)

గ్రామాల్లో దుర్గాదేవి మాత ను ఆగమనంతో ఊరేగింపుగా నిర్వహించడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంటోంది. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం గ్రామాల్లో కొత్త ట్రెండ్గా మారుతోంది. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని వీర్ సావర్కర్, శ్రీ నవ ఏకాంబిక యూత్ ల ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహాలను గ్రామాలకు తీసుకువచ్చి ఘనంగా మహిళలచే మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, ఉప సర్పంచ్ కోరి లావణ్య - సాయి నాథ్ లు దుర్గాదేవి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలను చేసి ఆగమన్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. దుర్గాదేవి ఆగమన్ గ్రామంలోని ప్రధాన విధుల గుండా ర్యాలీగా భక్తులు భక్తిశ్రద్ధల తో కొనసాగించారు. అమ్మవారి అనుగ్రహం గ్రామంపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు.ఈ ఆగమన్ అమ్మవారి పూజాల్లో యువత, మహిళలు, గ్రామస్తులు ఉత్సాహం గా పాల్గొంటున్నారు. దీంతో గ్రామా ల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొం దించడంతో పాటు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. సంప్రదాయాలు,భక్తిభావాలను భావిత రాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తు న్నాయి.దుర్గాదేవి ఆగమనంతో గ్రామాల్లో భక్తి పారవశ్యం వెల్లివి రుస్తుండ గా, అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆసక్తి చూపుతు న్నారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మి క కార్యక్రమాలతో పల్లెల్లో సందడి నెలకొంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధంగా దుర్గాదేవిని ఆహ్వానించి పూజలు నిర్వహించే సంప్రదాయం ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
ఆదివారం ,
అక్టోబర్ 11 2026
కరీంనగర్

అసాధ్యం నుంచి ఆవిర్భావం దాకా..కలగా మొదలై..
పోరాటంతో సాకారమైన జిల్లా!



-రాజన్న సిరిసిల్లకు పదేళ్లు.. ప్రజా సంకల్పానికి ఘన చరిత్ర.!

-మానేరు జలకళ.. మరమగ్గాల మోత.. వేములవాడ ఆధ్యాత్మిక వైభవం..

ప్రజల ఆకాంక్షతో పురుడుపోసుకున్న జిల్లా ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు! పదేళ్ల ప్రయాణంలో ప్రగతి అడుగులు.. ప్రజల ఆశలు.. భవిష్యత్తుపై కొత్త ఆకాంక్షలు!

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ రాజన్న సిరిసిల్ల జిల్లా

ఒక కల.. ఒక ఆశయం.. ఒక ప్రజా ఆకాంక్ష! ఎన్నో ఏళ్ల నిరీక్షణ.. ఎన్నో గొంతుకల నినాదం.. మరెన్నో హృదయాల ఆకాంక్ష! ఒకప్పుడు ప్రత్యేక జిల్లాగా ఏర్పడుతుందా లేదా అన్న సందేహాల మధ్య సాగిన ప్రయాణం.. చివరకు చరిత్రగా నిలిచింది. ప్రజల పట్టుదల ముందు అసాధ్యమనుకున్నది సుసాధ్యమైంది. ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రజల ఆకాంక్షలకు పరిపాలనా రూపం వచ్చింది. అదే రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావ ప్రస్థానం! 2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాగా ఆవిర్భవించిన రాజన్న సిరిసిల్ల.. నేటితో పదేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటోంది. ఇది కేవలం క్యాలెండర్‌లో పది సంవత్సరాలు గడిచిన సందర్భం మాత్రమే కాదు. ఒక ప్రాంత ప్రజల కల సాకారమైన రోజులను గుర్తుచేసుకునే సందర్భం. సాధించిన ప్రగతిని సమీక్షించుకునే సమయం. ఇంకా నెరవేర్చాల్సిన ఆశయాలను గుర్తించి, భవిష్యత్తుకు కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవాల్సిన కీలక ఘట్టం! ప్రజల కల.. పోరాటమే పునాది! ఒకప్పుడు కరీంనగర్ జిల్లాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేక జిల్లా గుర్తింపు రావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉండేది. జిల్లా ఏర్పాటుతో పరిపాలన ప్రజలకు మరింత చేరువవుతుందని, స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని, అభివృద్ధికి కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రజలు ఆశించారు. అయితే ఆ ఆకాంక్ష సాకారమయ్యే వరకు అనేక సందేహాలు, ఎదురుచూపులు కొనసాగాయి. కానీ ప్రజల ఆశయం అంత తేలిగ్గా వెనక్కి తగ్గలేదు. ప్రాంతాభివృద్ధిని కోరుకున్నవారు తమ గొంతుకలను ఒక్కటి చేశారు. ప్రత్యేక జిల్లా కోసం సాగిన ప్రజా ఆకాంక్ష క్రమంగా బలమైన ఉద్యమ స్ఫూర్తిగా మారింది. ప్రాంతం పట్ల ప్రేమ, భవిష్యత్తుపై ఆశ, స్థానిక గుర్తింపు కోసం తపన.. ఇవన్నీ కలిసొచ్చాయి. చివరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావానికి బాటలు పడ్డాయి. అది ఒక పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు.. ప్రజల ఆకాంక్షకు లభించిన గుర్తింపు! 2016 అక్టోబర్ 11న రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భవించినప్పుడు ఈ ప్రాంత ప్రజల మనసుల్లో కొత్త ఆశలు చిగురించాయి. తమ ప్రాంతానికి ప్రత్యేక పేరు, ప్రత్యేక పరిపాలనా గుర్తింపు రావడం గర్వకారణంగా నిలిచింది. ఆ రోజు నుంచి ఈ ప్రాంత అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైంది. పదేళ్ల ప్రస్థానం..


ప్రగతి పథంలో అడుగులు!

జిల్లా ఆవిర్భావం తర్వాత పదేళ్ల ప్రయాణాన్ని పరిశీలిస్తే సాగునీరు, వ్యవసాయం, వస్త్ర పరిశ్రమ, ఆధ్యాత్మిక పర్యాటకం, రహదారులు, విద్య, వైద్యం వంటి రంగాలు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ రంగాల్లో చేపట్టిన పనులు, ఏర్పడిన అవకాశాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. అయితే అభివృద్ధి అంటే నిర్మాణాలు, ప్రాజెక్టులు, రహదారులతోనే పూర్తయ్యేది కాదు. వాటి ఫలాలు ప్రతి రైతుకు, ప్రతి కార్మికుడికి, ప్రతి కుటుంబానికి చేరినప్పుడే అభివృద్ధికి అసలైన అర్థం లభిస్తుంది. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల పదేళ్ల ప్రయాణం విజయాలను గుర్తుచేస్తూనే, రాబోయే రోజుల్లో సాధించాల్సిన లక్ష్యాలను కూడా మన ముందుంచుతోంది.

మానేరు జలకళ.. రైతన్నకు కొత్త ఆశలు!

వ్యవసాయానికి నీరు ప్రాణాధారం. వర్షాల కోసం ఎదురుచూస్తూ, పంట చేతికొస్తుందో లేదోనని ఆందోళన చెందే రైతుకు సాగునీటి వసతి గొప్ప భరోసా. ఈ నేపథ్యంలో మధ్యమానేరు జలాశయం, అన్నపూర్ణ, మల్కపేట జలాశయాలు, ఇతర సాగునీటి వనరులు జిల్లాలో కీలక ప్రాధాన్యం కలిగి ఉన్నాయి.

జలవనరుల అభివృద్ధి, సాగునీటి లభ్యత మెరుగుపడటం వంటి అంశాలు వ్యవసాయానికి కొత్త అవకాశాలను కల్పిస్తాయి. నీటి వసతి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. చెరువులు, కుంటలు నీటితో కళకళలాడితే గ్రామీణ జీవనానికి కొత్త ఉత్సాహం





వస్తుంది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల్లో ఆశలు చిగురిస్తాయి.

మానేరు పరివాహక ప్రాంతంలో నీటి వనరులు, సాగునీటి ప్రాజెక్టులు రాజన్న సిరిసిల్ల అభివృద్ధి చర్చలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. రైతు పొలంలో పచ్చదనం విరబూస్తే దాని ప్రభావం ఒక్క కుటుంబానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది. కూలీలకు పనులు దొరుకుతాయి. పంటల ఉత్పత్తితో పాటు వాటి రవాణా, విక్రయాలకు సంబంధించిన కార్యకలాపాలు ఊపందుకుంటాయి.

అయితే ప్రతి ఎకరాకు నమ్మకమైన సాగునీరు అందించడం, నీటి వనరులను సమర్థంగా వినియోగించడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం వంటి అంశాలు ఇంకా ప్రాధాన్యం పొందాల్సి ఉంది. రైతన్న కళ్లలో కనిపించే ఆనందమే అభివృద్ధికి నిజమైన కొలమానం కావాలి.

మరమగ్గాల మోత.. సిరిసిల్లకు ప్రత్యేక గుర్తింపు!

రాజన్న సిరిసిల్ల పేరు వినగానే గుర్తుకొచ్చేది వస్త్ర పరిశ్రమ. మరమగ్గాల శబ్దం ఈ ప్రాంత జీవనంతో ముడిపడిపోయింది. వస్త్ర ఉత్పత్తి, చేనేత--మరమగ్గాల రంగం ద్వారా సిరిసిల్లకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ఈ రంగం వేలాది కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉండటం జిల్లాకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో ప్రాధాన్యాన్ని ఇస్తోంది.

ఒక వస్త్రం తయారయ్యే ప్రతి దశ వెనుక కార్మికుల శ్రమ దాగి ఉంటుంది. యంత్రాల మధ్య గంటల తరబడి పనిచేసే కార్మికులు, ఉత్పత్తి ప్రక్రియలో భాగస్వాములయ్యే కుటుంబాలు, చిన్న వ్యాపారులు.. ఇలా అనేక మంది జీవనాధారం ఈ రంగంపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కేవలం వ్యాపార రంగంగా చూడలేం. అది ఒక ప్రాంతపు జీవన సంస్కృతి, శ్రమశక్తి, ఆర్థిక గుర్తింపునకు ప్రతీక.

ఈ రంగం మరింత బలోపేతం కావాలంటే ఆధునిక సాంకేతికత, నాణ్యమైన ముడిసరుకు, మార్కెట్ అవకాశాలు, ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, కార్మికులకు స్థిరమైన ఉపాధి వంటి అంశాలపై నిరంతర దృష్టి అవసరం. నేతన్నల కుటుంబాల్లో ఆర్థిక భద్రత పెరిగినప్పుడే సిరిసిల్ల వస్త్ర వైభవం మరింత సుస్థిరమవుతుంది. మరమగ్గాల మోత ఎప్పుడూ వినిపించాలి.. ఆ మోత వెనుక పనిచేసే నేతన్న ఇంట్లోనూ ఆనందం వెల్లివిరియాలి! ఇదే సిరిసిల్ల భవిష్యత్తు అభివృద్ధికి కీలకమైన ఆశయం.


దక్షిణ కాశీ వేములవాడ.. ఆధ్యాత్మిక వైభవానికి చిరునామా!

రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చే క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతి కలగలిసిన ఈ క్షేత్రం జిల్లా గుర్తింపులో కీలక పాత్ర పోషిస్తోంది. వేములవాడ అభివృద్ధి అంటే ఆలయ పరిసరాల అభివృద్ధితోనే ఆగిపోకూడదు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, రవాణా సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వసతి, రద్దీ నియంత్రణ వంటి అంశాలకూ సమాన ప్రాధాన్యం ఉండాలి. మూలవాగు నుంచి ఆలయం వరకు రహదారి విస్తరణతో పాటు మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి పనులు క్షేత్ర అభివృద్ధికి దోహదపడే అవకాశాలున్నాయి. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగే కొద్దీ స్థానిక వ్యాపారాలు, రవాణా, వసతి, ఇతర సేవారంగాలకు కూడా అవకాశాలు విస్తరిస్తాయి. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించే మార్గాలు ఏర్పడతాయి. ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తే వేములవాడ వైభవంతో పాటు జిల్లా ఆర్థిక కార్యకలాపాలకూ మరింత ఊతం లభిస్తుంది.

రాజన్న క్షేత్రం భక్తుల విశ్వాసానికి నిలయంగా కొనసాగుతూనే, సౌకర్యాలు, పరిశుభ్రత, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలోనూ ఆదర్శంగా నిలవాలన్నది ప్రజల ఆకాంక్ష.

మౌలిక వసతులు.. అభివృద్ధికి బాటలు!

ఒక జిల్లా అభివృద్ధిని అంచనా వేయాలంటే అక్కడి రహదారులు, విద్యాసంస్థలు, వైద్య సదుపాయాలు, తాగునీటి వసతులు, ప్రజలకు అందుబాటులో ఉన్న





పరిపాలనా సేవలను కూడా పరిశీలించాలి. గ్రామం నుంచి పట్టణానికి వెళ్లే రహదారి మెరుగుపడితే ప్రయాణ సమయం తగ్గుతుంది. విద్యాసంస్థలు అందుబాటులో ఉంటే విద్యార్థులకు అవకాశాలు పెరుగుతాయి. వైద్య సేవలు ప్రజలకు చేరువైతే అత్యవసర సమయాల్లో ఉపశమనం లభిస్తుంది.

రాజన్న సిరిసిల్ల పదేళ్ల ప్రస్థానంలో ఈ రంగాల అభివృద్ధిని సమీక్షించుకోవడం అవసరం. జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణానికి సమానమైన అభివృద్ధి అవకాశాలు అందుతున్నాయా? మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయా? మహిళలకు ఆర్థిక స్వావలంబనకు తగిన అవకాశాలు లభిస్తున్నాయా? ఈ ప్రశ్నలకు లభించే సమాధానాలే జిల్లాలో అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తాయి.

ప్రజలకు చేరువైన పరిపాలన, వేగంగా స్పందించే వ్యవస్థ, పారదర్శకమైన సేవలు.. ఇవన్నీ జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లగలవు. అభివృద్ధి ఫలాలు కొద్దిమందికే పరిమితం కాకుండా అన్ని వర్గాలకు చేరినప్పుడే పదేళ్ల ప్రయాణం మరింత అర్థవంతమవుతుంది.

విజయాల గుర్తింపు.. సవాళ్లపై దృష్టి!

పదేళ్లు పూర్తయిన ఈ సందర్భంలో సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం ఎంత ముఖ్యమో, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించడం కూడా అంతే ముఖ్యం. రైతుకు సాగునీరు, పంటకు గిట్టుబాటు ధర, నేతన్నకు నిరంతర పని, యువతకు ఉపాధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు అందుబాటులో వైద్యం.. ఇవన్నీ ప్రజల ఆశయాల్లో భాగమే.

పరిశ్రమలు బలోపేతం కావాలి. స్థానిక వనరులకు తగిన విలువ కల్పించాలి. యువత నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు పెరగాలి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. వేములవాడ వంటి ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి స్థానిక ప్రజల జీవనోపాధికి కూడా తోడ్పడాలి.

ఇవి నెరవేరినప్పుడే జిల్లా ఆవిర్భావం వెనుక ఉన్న అసలు ఆశయం మరింత బలపడుతుంది. ప్రజల భాగస్వామ్యంతో, సమన్వయంతో, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగితే రాజన్న సిరిసిల్ల మరిన్ని రంగాల్లో తన ప్రత్యేకతను చాటుకునే అవకాశాలు ఉన్నాయి.

పదేళ్ల జ్ఞాపకం.. రేపటి తరానికి స్ఫూర్తి!

ఒక జిల్లా పుట్టుక వెనుక ప్రజల ఆశలు ఉంటాయి. దాని ఎదుగుదల వెనుక అనేక మంది శ్రమ ఉంటుంది. రైతు చెమట, నేతన్న నైపుణ్యం, కార్మికుడి కష్టం, వ్యాపారి పట్టుదల, ఉద్యోగి సేవ, ప్రజల భాగస్వామ్యం.. ఇవన్నీ కలిసి ఒక ప్రాంత ప్రగతి కథను నిర్మిస్తాయి. రాజన్న సిరిసిల్ల పదేళ్ల ప్రయాణాన్ని కూడా ఈ కోణంలోనే చూడాలి.

నాడు ప్రత్యేక జిల్లా కోసం కలలు కన్న ప్రజలు.. నేడు తమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నారు. గత పదేళ్లలో ఏర్పడిన గుర్తింపును మరింత బలోపేతం చేస్తూ, రాబోయే పదేళ్లలో ఉపాధి, వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ఒకప్పుడు కలగా మొదలైంది.. ప్రజల ఆకాంక్షతో రూపుదిద్దుకుంది.. ఇప్పుడు భవిష్యత్తుపై ఎన్నో ఆశలను మోస్తోంది!

రాజన్న సిరిసిల్ల జిల్లా పదేళ్ల ప్రస్థానం ప్రజా సంకల్పానికి గుర్తు. ఈ ప్రయాణం మరింత ప్రగతివంతం కావాలంటే అభివృద్ధి ప్రతి ఇంటి గడపను తాకాలి. రైతు ముఖంలో సంతోషం కనిపించాలి. నేతన్న కుటుంబంలో భరోసా పెరగాలి. యువతకు అవకాశాలు లభించాలి. వేములవాడ ఆధ్యాత్మిక వైభవం మరింత విస్తరించాలి. గ్రామాలు, పట్టణాలు సమానంగా అభివృద్ధి చెందాలి. రాజన్న ఆశీస్సులతో ఈ ధార్మిక, కార్మిక, కర్షక క్షేత్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని.. ప్రజల జీవితాల్లో సంతోషం, సౌభాగ్యం, భద్రత నిండాలని ఆకాంక్షిద్దాం.

ఓ కల.. ఓ పోరాటం.. ఓ చరిత్ర!

రాజన్న సిరిసిల్లకు పదేళ్లు.. రేపటి ప్రగతికి కొత్త పునాదులు!

